ఇతరుల జోక్యాన్ని ఆసియా సహించదు
నెహ్రూ హెచ్చరిక
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

ఆంధ్రరాష్ట్రంలో పంచవర్ష ప్రణాళిక వ్యయం పెరుగుదల
—2 వ పేజీ

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 41. సంచిక 103 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 15-7-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

పశ్చిమగోదావరిలో అతివృష్టివల్ల పైరుకు కలిగిన నష్టం వివరాలు

సమాజవికాస కార్యక్రమ అనుబంధ స్కీముల శీఘ్రాచరణ అవశ్యకత

హైడ్రోజన్ బాంబు ప్రేలుళ్లు

అమెరికా స్పష్టీకరణ

న్యూయార్కు, జూలై 13: రష్యాలో అణుశక్తి పరిశోధనలు అంతం అయ్యేదాకా అమెరికా మార్షల్‌దీవుల్లో హైడ్రోజన్ బాంబులను, అణుబాంబులను పగలగొడుతూనే వుంటుందని అమెరికా ప్రతినిధి సియర్సు నేడు ధర్మకర్తృత్వ సంఘంవారికి తెలియజెప్పారు.

పూర్వం ఈ బాంబుల పరీక్షల వల్ల ఆరోగ్యం చెడినవారంతా ఇప్పుడు బాగావున్నారు, అందులో ఎవ్వరూ చచ్చిపోలేదు. ఇళ్లగూడా కాళనం కాలేదు అని ఆయన వివరించారు.

వివిధ శాఖల ప్రధానాధికారులకు రాష్ట్ర ప్రభుత్వాదేశం

కమిషనర్‌కు సమన్వయాధికారం

కర్నూలు, జూలై 14: మే 16 వ తేదీన కాకినాడలో జరిగిన వివిధ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానాధికారుల సమావేశం చేసిన సిఫార్సుల కిను గుణంగా సమాజవికాస కార్యక్రమాలకు అనుబంధంగా అమలు జరిగే స్కీములను త్వరగా అమలు జరిపే పూర్తి బాధ్యతను స్వీకరించవలసిందిగా అభివృద్ధిశాఖల ప్రధానాధికారులందరినీ ఆంధ్ర ప్రభుత్వం కోరింది. ఆయా అధికారులకు ప్రభుత్వం ఇంకా యీ క్రింది సూచనల నిచ్చింది.

వివిధ శాఖల ప్రధానాధికారులూ చేసే పనులను అభివృద్ధిశాఖ కమిషనరు సమన్వయం చేస్తారు. సమాజ వికాస కార్యక్రమాలకు అనుబంధంగా జరిగే పనులలో గాని, మామూలుగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో గాని పని చేసే సాంకేతిక నిపుణులందరూ శాఖల ప్రధానాధికారుల అజమాయిషీలోబడి పని చెయ్యాలి. ఆయా సాంకేతిక నిపుణులందరి మీదా ప్రభుత్వ శాఖల ప్రధానాధికారులకు ప్రత్యేక పర్యవేక్షణాది అధికారాలన్నీ ఉంటవి.

ప్రస్తుతం అమలులో వున్న ఏర్పాట్లప్రకారం సమాజవికాస కార్యక్రమాధికారికి ఆ కార్యక్రమ మంతటికీ బాధ్యత వహించాలి. అంతేకాక ఆయా ప్రాజెక్టులలో జరిగే కార్యకలాపాల పట్ల ప్రజల అభిమానాన్ని సమీకరించి, ఇతోధిక సముత్సాహంతో ఆయా కార్యక్రమాలలో ఇంకా యెక్కువమంది పాటిలో పాల్గొనేటట్లు చేయవలసిన ప్రత్యేక బాధ్యతకూడా సమాజవికాస కార్యక్రమాధికారిపై వున్నది.

లోగడ అమలులోవున్న ఏర్పాటు కారణంగా అధికారులమధ్య పరస్పర సహకారం, సయోధ్య లేకపోవడంవల్ల కార్యక్రమాలను అమలుజరిపే విషయంలో అనివార్యంగా కాలవిలంబనం సంభవిస్తున్నది. ఆ లోపాన్ని సరిదిద్దడమే యీ కొత్త ఏర్పాటు ఉద్దేశము. సమాజ వికాస కార్యక్రమాలప్రకారం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో పనిచేస్తున్న అధికారు లందరూ, యీ ఏర్పాటు ననుసరించి, పరస్పర సహకారంతో ప్రభుత్వశాఖల ప్రధానాధికారుల ప్రత్యేక పర్యవేక్షణలో పనిచేస్తారు. కనుక సమాజవికాస కార్యక్రమ కేంద్రాలలో జరిగే పనులు త్వరగా జరుగునని అనుకొంటున్నారు.

ఇండోచైనా సమస్యపై అగ్రరాజ్యత్రయ చర్చలు

ముగ్గురుపరదేశాంగమంత్రులసమాలోచనలలో పశ్చిమరాజ్యాల ఐక్యతకు ప్రాధాన్యం

పారిస్, జూలై 13: అగ్రపశ్చిమరాజ్యాల విదేశాంగ మంత్రులు ముగ్గురూ నేడిక్కడ సమావేశమై పశ్చిమరాజ్యాల ఐక్యతనుగురించీ, ఇండోచైనా సమస్యను గురించీ ముఖ్యచర్చలను ప్రారంభించారు. ఈ చర్చలు ఒకరోజంతా జరుగుతవి. ఈ ముగ్గురి సమావేశంతో ఇండోచైనా చర్చల ప్రధానరంగం తాత్కాలికంగా జెనీవానుంచి పారిస్‌కు మారింది.

ఫ్రెంచి విదేశాంగమంత్రి ప్రధానీ అయిన మెండీస్ ఫ్రాన్స్, అమెరికా విదేశాంగమంత్రి డలస్, బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ నేటి మధ్యాహ్నం ఇక్కడ కలిశారు. ఇక్కడ సమావేశమయినారు. యీ సమావేశం ఏర్పాటు కావటంలో ఉద్దేశ్యం పశ్చిమరాజ్యాల ఐక్యతను రక్షించటమేనని తెలుస్తున్నది.

జెనీవా సమావేశాన్ని అమెరికా ఇప్పుడు బహిష్కరిస్తున్నది. ఫ్రాన్స్ ఇండోచైనా విషయమయి చేసుకునే ఒప్పందాన్ని అమోదించటానికి అమెరికా ఇష్టపడకుండున్నది. జెనీవా సమావేశానికి అమెరికా ఎడంగా ఉండేట్లయితే, పశ్చిమరాజ్యాల ఐక్యత భంగపడుతుందని జెనీవా సంప్రదింపుల్లో పాల్గొంటున్న అమెరికన్ రాయబారి జాన్సన్, పారిస్‌లోని అమెరికన్ రాయబారి జీలాస్ లిద్దరూ డలస్‌ను టెలిఫోన్‌లో చాలా గట్టిగా హెచ్చరించినట్లు తెలుస్తున్నది. ఈ హెచ్చరిక మూలంగా డలస్ తనకై తానుకోరి ఈ సమాలోచనలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. ఇండోచైనాలో శాంతి ఏర్పడటానికి అమెరికా ఆటంకం కలిగించిందన్న అభిప్రాయమే ఫ్రాన్సులో కలిగితే, ఫ్రాన్స్ అట్లాంటిక్ ఒప్పందంనుంచే నిష్క్రమించవచ్చునని ఆ రాయబారు లిద్దరూ డలస్‌ను గట్టిగా హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

మెండీస్ ఫ్రాన్స్ సంతృప్తి

ఈ సంప్రదింపులకు తాను చాలా సంతృప్తిచెందినట్లు ఫ్రెంచి ప్రధాని మెండీస్ నేటి రాత్రి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ప్రకటించారు. సంప్రదింపులు రేపు ఉదయం కూడా జరుగుతవనీ, ఆ తరవాత, డలస్ జెనీవా సమావేశానికి వచ్చేదీ లేనిదీ ప్రకటించబడుతుందనీ ఆయన తెలియజేశారు.

రేపు మెండీస్ ఫ్రాన్స్ జెనీవా సంప్రదింపులకు హాజరు కావలసి వున్నది.

బ్రిటన్, ఫ్రాన్సుల ఐక్యత

సంప్రదింపుల ధోరణిని గురించి మెండీస్ ఫ్రాన్స్ చెప్పిన ఈ కొద్ది మాటలు తప్పితే ఈడెన్ కానీ, డలస్ కానీ ఏమీ తెలియజేయలేదు. అయితే ఫ్రెంచిప్రధాని కార్యాలయోద్యోగులు మాత్రం ఒక విషయం తెలియజేశారు. ఇండోచైనా యుద్ధపరిష్కారం విషయమై బ్రిటన్, ఫ్రాన్సులు రెండూ చాలా గట్టిగా నిలిచి ఒకే అభిప్రాయాన్ని డలస్‌కి తెలియజేసిన పని వాళ్లు తెలియజేస్తున్నారు.

అగ్నేయాసియా ఒప్పందంపై చర్చలు

ఈడెన్, డలస్, మెండీస్ ఫ్రాన్సుల సమావేశంలో అగ్నేయాసియా రక్షణ

(3 వ పేజీ చూడుడు)

ప్రెస్ కమిషన్ నివేదిక పై సంతకాలు

సమర్పణకు సిద్ధం: అందరి ఆమోదం పొందగలదని రాజాధ్యక్షు ఆశాభావం

బొంబాయి, జూలై 14: భారత ప్రభుత్వం నియమించిన ప్రెస్ కమిషన్ వారు తాము తయారుచేసిన నివేదికపై నేడు సంతకాలు చేశారు దీనిని భారతప్రభుత్వానికి అందచేయటానికై కమిషన్ కార్యదర్శి ఎస్. గోపాలన్ రేపు ఢిల్లీ వెడుతున్నారు.

కమిషన్ అధ్యక్షుడు రాజాధ్యక్షు సంతకం చేసిన తర్వాత ఈ నివేదిక తయారుచేయటం 'అభిమాన పురస్సరమైన' పనిగా వుండిందనీ, నివేదిక అందరి ఆమోదం పొందగలదని ఆశిస్తున్నామనీ అన్నారు. సభ్యుడు కె. పి. రామస్వామిఅయ్యర్ యీనివేదిక ఫలితంగా పత్రికలు జర్నలిస్టుల పరిస్థితి మెరుగవగలదని ఆశిస్తున్నామన్నారు.

నివేదికపై సంతకాలు చేయటం ఒక చిన్న కార్యక్రమంగా జరిగింది. కమిషన్ సభ్యులు 11 మంది లో 9 మంది హాజరైనారు. మిగతా ఇద్దరు అన్యత్రావుండి తమ ఆమోదాలు పంపారు.

ఈకమిషన్‌ను ప్రభుత్వం 1952 అక్టోబరు 3 వ తేదీని నియమించింది. ఈ 21 మాసాలలో దీరు 14 సమావేశాలు జరిపారు. వీరికి 150 విజ్ఞాపికలు అందాయి. 414 మంది వీరిముందు తమ అభిప్రాయాలు తెలిపారు.

వెంటనే నివేదిక అందజేయాలని అధికార్లకు ఆంధ్రప్రభుత్వ ఆదేశం

రైతులకు సహాయపడమని కలెక్టరుకు ఉత్తర్వు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, జూలై 14: ఇటీవల కురిసిన తుంభవృష్టి కారణంగా బాదంపూడి, భీమడోలులకుమధ్య ఏలూరు కాలవకు గండ్లు పడడంవల్ల పశ్చిమగోదావరిజిల్లాలో ఎంత పంట నష్టమయినదీ తెలిపే నివేదిక పంపించమని ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది. రెవిన్యూమంత్రి కోటిరెడ్డిగారు ఈవేళ ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

పైరు నష్టం సంభవించిన రైతులకు తగు సహాయం చేయవలసిందిగా పశ్చిమగోదావరిజిల్లా కలెక్టరును కోరామనికూడా కోటిరెడ్డిగారు ఈ సందర్భంలో చెప్పారు.

ఏలూరు కాలవకు గండ్లు పడడంవల్ల రైతులకు కలిగిన నష్టం గురించి ఆంధ్ర పత్రికలో వెలువడిన వార్తను రెవిన్యూమంత్రి దృష్టికి తీసుకురాగా తగిన చర్యలు తీసుకొని రైతులకు సహాయపడే అధికారాలు జిల్లా కలెక్టర్లకు ఉన్నవంటూ కోటిరెడ్డిగారు ఇలా అన్నారు:

"ఆహారధాన్యాల ఉత్పత్తి ప్రణాళికలననుసరించి ఇతోధిక సహాయం చేయవలసిందిగా భారత ప్రభుత్వాన్ని ఆంధ్రప్రభుత్వం కోరింది. ఈ ప్రణాళికలను ఇదివరకే పంపించాము.

"ఆహార ధాన్యాలపై కంట్రోళ్లు రద్దయినవి. లోగడకంటే పరిస్థితి ఇప్పుడు కొంచెం చక్కపడ్డప్పటికీ ఆహార ధాన్యాల విషయంలో భారత ప్రభుత్వం ఏనురుపాటుగా వ్యవహరిస్తుందనుకోను. ఈ విషయంలో మనం సంతృప్తివైఖరి నవలంబించరాదు. కనీసం ఒక్క రోజాదికి సరిపోయే ఆహార ధాన్యాలనయినా మనంనిలవచెయ్యాలి.

ముఖ్యమంత్రికి, రివెన్యూమంత్రికి డిప్యూటీస్పీకర్ అభ్యర్థన

తాడేపల్లిగూడెం, జూలై 12: ఈ నెల 9, 10 తేదీలలో కురిసిన విపరీత వర్షాలవల్ల ఈ జిల్లాలో నష్టపడ్డ రైతులు తిరిగి నాట్లు వెయ్యడానికి అప్పులు ఇప్పించాలనీ, లోగడ ఇచ్చిన అప్పుల వసూలు వచ్చే జనవరినెల వరకూ వాయిదావెయ్యాలనీ, ఇప్పుడు నారుమళ్లు పెంచి నాట్లు వేయడానికి వీలుకాదుకనుక తక్కువ పోషణతో పెరిగే ప్రత్యేక వరి విత్తనాలను ప్రభుత్వం సప్లయిచేయించాలనీ కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులు, రెవిన్యూమంత్రి కోటిరెడ్డిగారలకు ఆంధ్ర శాసనసభ డిప్యూటీస్పీకరూ, పశ్చిమగోదావరిజిల్లా ఇరిగేషన్ కమిటీ సలహాసభ్యుడూ అయిన పసల సూర్యచంద్రరావుగారు జాబులు వ్రాశారు.

ఈ నెల 9, 10 తేదీలలో కురిసిన వానవలన ఈ జిల్లాలో ఏర్పడ్డ పరిస్థితిని వివరించి ప్రభుత్వం సకాలంలో తగుచర్యలు తీసుకొనక పోయినట్లయితే తరతరాలనుంచీ మిగులు ప్రాంతంగా పేరిన్నికగన్న ఈ ప్రాంతం తరుగు ప్రాంతంగా మారే ప్రమాదం కనిపిస్తున్నదని డిప్యూటీస్పీకరు పసల సూర్యచంద్రరావ్ గారు ఆ జాబులలో హెచ్చరించారు. ఈ ప్రమాద నివారణకుగాను ప్రభుత్వానికి ఆయన ఈ దిగువ సూచనలు చేశారు.

"లోగడ రుణాలు ఇచ్చినవారిలో సహా రైతులందరికీ ప్రభుత్వం అప్పులివ్వాలి. లోగడ ఇచ్చిన అప్పుల వసూలు వచ్చే జనవరివరకూ వాయిదా వెయ్యాలి. ఇప్పుడు పొలందున్న, నారు మళ్ళు వెయ్యడానికి వీలుకాదు. కనుక తక్కువ పోషణతో పెరిగే ప్రత్యేక వరివిత్తనాలు సప్లయి చేయించాలి. అయితేకరాలకు తక్కువ భూవసతి వున్న రైతులలో ఒక్కొక్కరికి ఎకరానికి 25 రూపాయలు అప్పుగా యివ్వాలి. కాలవగండ్లు, చెరువుగండ్లూ మొదలయినవాటిని త్వరగా మరమ్మత్తు చేయించమని పబ్లిక్ వర్క్సు శాఖవారిని ఆదేశించాలి. ఈ తాలూకాలో చాలా ఇండ్లు పడిపోయినవి. కనుక తాటిఆకులూ మొదలయినవి ఉచితంగా ఇచ్చి, ఇంటికి ముప్పయి రూపాయి లివ్వాలి."

డెల్టా ప్రాంతమంతా ఈ వానవల్ల దెబ్బ తిన్నదని సూర్యచంద్రరావుగారు ఆ జాబులలో వివరించారు.

(స్వ. వి.)

కొరియా యుద్ధ విరమణ సంధి

తన సంతకం విషయమై వాన్‌ఫ్లిట్ ప్రకటన

రిమోడి జనీరో, జూలై 14: కొరియాలో యుద్ధ విరమణ సంధి మీద తాను తన ఇష్టానికి విరుద్ధంగా సంతకం చేసినట్లు అమెరికా మాజీ దూర ప్రాచ్యసేనాని జనరల్ మార్క్ వాన్ ఫ్లీట్ నేడు ఇచ్చట వెల్లడిచేశారు.

ఆసమయంలో విజయుణ్ణక్కట్టలు కన్నిస్తూ ఉండగా, ఈ యుద్ధ విరమణ ఏర్పాట్లు జరిగాయని గూడా ఆయన అన్నారు.

భీమడోలు వరకు కృష్ణనీరు సరఫరా

రాజమండ్రి, జూలై 16: అత్యవసరమైన యిరిగేషన్ పనులకుగాను కృష్ణానదీజలాలను భీమడోలువరకు సరఫరా చేయగలమని కొల్వ పడమటి గట్టున పడినగండ్లు రెండు రోజులలో పూడ్పించగలమనీ, పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ శివసుబ్రహ్మణ్యంగారు నేడు ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ చైయిర్మన్ శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారికి హామీ నిచ్చారు.

వెంటనే నాట్లువేసే విషయంలో చిక్కులు కలుగుతాయని భావించవద్దని ఏలూరుతాలూకా వ్యవసాయదారులకు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ సూర్యనారాయణగారు పార్లమెంటుసభ్యులు శ్రీ కె. యస్. తిలక్, మల్లారెడ్డినాయుడు, తాతా జనార్దనరావుగార్లతో కలిసి యిదటకువచ్చి జిల్లాలోని పార్టీ కార్యకర్తలతో సంప్రతించారు. పిదప శ్రీ సూర్యనారాయణగారు పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు ఇంజనీరుతో మాట్లాడారు. (స్వ. వి.)

గ్వాటిమాలాలో ఆర్మాస్ ప్రభుత్వం

అమెరికా పరిగణన

వాషింగ్టన్, జులై 14: గ్వాటమాలాలో ఏర్పడిన ఆర్మాస్ ప్రభుత్వాన్ని నేడు అమెరికా గుర్తించింది.

ఆంధ్రలో ప్రాజెక్టులు: ప్రభుత్వ వివరణ

కర్నూలు, జూలై 13: "తుంగభద్ర ప్రాజెక్టు, రొంపేరు డ్రెయినేజి పథకం, రాళ్లపాడు ప్రాజెక్టు రెండవదశ, ఎగువ పెన్నార్ ప్రాజెక్టు, భైరవానితిప్ప ప్రాజెక్టులు అవిభక్త మద్రాసురాష్ట్ర ప్రభుత్వ సూచనప్రకారం ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్పబడ్డాయి. మొదటి నాల్గుప్రణాళిక వ్యవధి పూర్తి అయేనాటికి సంపూర్తిచేయబడవలసిఉంది. ఇక భైరవానితిప్ప ప్రాజెక్టు మైసూరుప్రభుత్వంతో ఇంకా ఒడంబడికి కుదరనందున నిర్మించటానికి వీలుకాక పోయింది" అని ఆంధ్రప్రభుత్వ ప్రకటన తెలియజేస్తున్నది.

"ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, కృష్ణాబారేజ్ పథకం, తుంగభద్ర హైలెవెల్ కాలువ, వంశధార ప్రాజెక్టు, నందికొండ ప్రాజెక్టులను కూడా ప్రథమ పంచవర్షప్రణాళికలో చేర్చమని ప్లానింగ్ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది."

"కృష్ణా-రెగ్యులేటర్ పథకం ప్రణాళికలో చేర్చబడింది. మిగతావానివిషయంలో ఉత్తర్వులకు ఎదురుచూస్తున్నాం," అనికూడ ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడ్డ ప్రాజెక్టులనూ చేర్చాలని తాము సిఫార్సుచేసిన ప్రాజెక్టులనూ ఈ ప్రకటన వివరిస్తున్నది.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా వివరిందబడింది:

"తుంగభద్ర హైలెవెల్ కాలువ, నందికొండ ప్రాజెక్టు విషయంలో ఆంధ్ర-హైదరాబాద్ ప్రభుత్వాల సమస్యనిపరిష్కరించటానికి ప్లానింగ్ కమిషన్‌కు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సమర్పించారు. నందికొండ, తుంగభద్ర హైలెవెల్ కాలువ, వంశధార ప్రాజెక్టులను త్వరలో ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చమని ప్లానింగ్ కమిషన్ అభ్యర్థించబడింది.

"తరుగు, ఓనుప్రాంతాల శాశ్వత అభివృద్ధికి ఉద్దేశించబడిన 9.97 కోట్ల రూపాయలు ఖర్చయే 28 మధ్యరకం, చిన్న ఇరిగేషన్ పథకాలనుకూడా రాష్ట్రప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు సిఫార్సుచేసింది. అయితే, ప్లానింగు కమిషన్ వీటిలో 17 పథకాలను ఆమోదించి, వీటి అమలుకు అయిదు కోట్ల రూపాయలఖర్చును సహాయంగా మంజూరుచేసింది."

ఆంధ్రలో మైనర్ ఇరిగేషన్ పథకాలు

8.05 కోట్ల రూ ఖర్చయే 141 చిన్న ఇరిగేషన్ పథకాల జాబితాను భారత ప్రభుత్వానికి పంపి, ఈపథకాలను ప్రారంభించటానికి 4 కోట్ల రూ అప్పును గ్రాంటుగా ఇమ్మని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

"ఈపథకాలలో శ్రీకాకుళంకు 16 విశాఖపట్టణంకు 15, తూర్పుగోదావరికి 12, పశ్చిమగోదావరికి 6 కృష్ణాకు 8, గుంటూరుకు 23, నెల్లూరుకు 25, కర్నూలుకు 12, కడపకు 18, చిత్తూరుకు 7, అనంతపురంకు 4 చేర్చబడ్డాయి.

ఈపథకాలవిషయంలో భారత ప్రభుత్వ ఆమోదానికై రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది.

ప్రథమ, రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడే ఇరిగేషన్ ప్రాజెక్టులను గురించి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది.

ప్రభుత్వం సిఫార్సుచేసిన మధ్యరకం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులజాబితాలో విశాఖపట్టణం జిల్లాలోని తాండవ రిజర్వాయర్, గుంటూరుజిల్లాలోని గుండ్లకమ్మ, కె. సి. కెనాల్ అభివృద్ధిపథకాలుకూడా ఉన్నాయి.

ఈక్రింది 17 పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది: 1. మల్లిమడుగు 2. ఉప్పుటేరు 3. పాలేరు 4. నక్కలగండి 5. కాశంగి 6. పింపన్నాడి 7. దిగువ సాగిలేరు 8. పిడ్డిలగండి 9 బర్రేడు 10. కె. సి. కెనాల్ 11 గంభీరంగడ్డ 12. నాగావళి 13. సీతానగరం 14. విద్యారణ్యస్వామి చెరువు పునరుద్ధరణ 15. నారాయణపురం 16. బండికట్టు 17 వేగావతి.

రెండవ పంచప్రణాళికలో చేర్చవలసిన ప్రతిపాదనలను ఇంకా ప్రభుత్వం ఖరారుచెయ్యలేదు." స్వ. వి.

"సూయజ్ ప్రాంతంనుంచి బ్రిటన్ వైదొలగవలసిన సమయం వచ్చింది"

మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో ప్రధాని చర్చిల్ స్పష్టీకరించిన సూచన

లండన్, జులై 14: సూయజ్ కాలువ ప్రాంతం నుంచి బ్రిటన్ తప్పుకోవలసిన సమయం వచ్చిందని ప్రధాని చర్చిల్ గత రాత్రి ఇక్కడ మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఆయన ప్రసంగం వివరాలుకానీ, అందులోనే ప్రసంగించిన యుద్ధ మంత్రి ఆంతోనీ హేడ్ ప్రసంగం కానీ ప్రకటనకాలేదు. సమావేశం సూయజ్ సమస్యను గురించి ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

కెన్యాలో 505 గురు ఆఫ్రికన్లఉరి

లండన్, జులై 18: కెన్యాలో అవాంతరస్థితిని ప్రకటించిన అనంతరంనుంచి, జులై పొద్దువరకు 505 మంది ఆఫ్రికన్‌లను బ్రిటిష్ వలస ప్రభుత్వం ఉరితీయించినట్లు ఆలివర్ లిటిల్‌టన్ నేడు కామన్సుసభకి తెలియజెప్పారు.

కైరో చర్చలు

కైరో, జులై 13: సూయజ్ వ్యవహారాన్ని గురించి బ్రిటన్ ప్రతిపాదించిన కొత్త ప్రతిపాదనల్లో కొన్ని అంశాలను ఈజిప్టు తిరస్కరించినట్లు రూఢిగా తెలుస్తున్నది.

బ్రిటను తన ప్రతిపాదనల్లోటర్కీ, పర్షియా, ఇంకా ఇతర అరబ్ రాజ్యాలకు అపాయం వాటిల్లిన పక్షంలో సూయజ్ స్థావరాలను పునరుద్ధరించాలని కోరింది. ఈజిప్టు పర్షియాను ఈ అరబ్ రాజ్యాలతో చేర్చడానికి అంగీకరించడం లేదని, టర్కీని గూర్చి అనుకూల్యం చూపిస్తున్నదని తెలుస్తున్నది.

బ్రిటన్ ఈ స్థావరాల్లోని పైన్యాలను 2 సంవత్సరాల్లో ఉపసంహరిస్తానని సూచించింది. కాని ఈజిప్టువారు 18 నెలల్లో ఈ పని పూర్తి కావాలంటున్నారు.

1936 ఆంగ్లో ఈజిప్షియన్ సమాధానం అయిపోయిన తర్వాత, మరో సమాధానం చేసుకోవాలని, దాని జీవితం 10 ఏండ్లుగా వుండాలని బ్రిటన్ అంటున్నది. ఈజిప్టువారు 7 సంవత్సరాలు చాలంటున్నారు.

ఈజిప్టువారు తమ ఈ ప్రతిపాదనలను కైరోలోని బ్రిటిష్ రాయబారి రాల్ఫ్ స్టీవన్‌సన్‌కు అందజేశారు. అయన వీటిని లండనుకు చర్చిల్ ప్రభుత్వం పరిశీలనకు పంపారు.

కైరోలోని రాజకీయ వర్గాలవారు ఈ అభిప్రాయభేదాలు అంత గొప్పవేమీ కావని, ఒపికతో మూర్చుంటే, వ్యవహారం సవ్యంగా తేలవచ్చునని భావిస్తున్నారు.

భూసంస్కరణలకు రాష్ట్రంలో అమలుజరిపే శాసనాల వైనం

వివరాల సేకరణకు ప్రత్యేకోద్యోగి ఏర్పాటు

మద్రాసు, జులై 14: భూమిసంస్కరణల సందర్భంలో ఏ ఏ రాష్ట్రంలో ఏ ఏ శాసనాలు ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వాలచే అమలు జరుపబడినదీ, ఏ ఏ శాసనాలు అమలుజరుపడానికి సిద్ధంగా వున్నదీ వెంటనే నివేదికలు తయారుచేయించి, ఆయా రాష్ట్రప్రభుత్వాలు తమకు తెలియజేయవలసినదిగా వివిధ రాష్ట్రప్రభుత్వాలకు ప్లానింగు కమిషనువారు ఆదేశ నిచ్చారు.

ఈ లేఖను పురస్కరించుకొని ఆంధ్రప్రభుత్వంవారు ఆంధ్రరాష్ట్రంలో అమలులోఉన్న భూసంస్కరణలు ఇత్యాది విషయాలను సేకరించి నివేదికను తయారుచేయడానికి ఆంధ్ర రెవిన్యూబోర్డు ఇరిగేషను సహాయకార్యదర్శి శ్రీ గుండు రామమూర్తిగారికియీ ఉద్యోగం నిమిత్తమై మూడుమాసాల పాటు నియమించారు. వారు ఈనెల 2 వ తేదీన తమ కొత్త ఉద్యోగంలో ప్రవేశించినని ప్రారంభించారు. వారి స్థానే ఇరిగేషను సహాయ కార్యదర్శిగా నెల్లూరునుంచి శ్రీ రామచంద్రారెడ్డిగారిని నియమించారు.

భూమి సంస్కరణలమీద్దర్శి ఏ ఏ రాష్ట్రంలో ఏమి జరిగినది సమగ్రమైన ప్రచురణ ఏర్పాటు ప్లానింగ్ కమిషనువారికి లభ్యం కావటమూ, భూమిసంస్కరణలనుమార్చి ఆయా రాష్ట్రాల్లో జరిగిన

(3 వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ వజ్రోత్సవం జరిపే సూచన

న్యూఢిల్లీ, జులై 14: రాబోయే కాంగ్రెసు సమావేశం 60 వది. దానిని వజ్రోత్సవం మాదిరిగా జరపవలెనా లేదాలన్న విషయమై కార్యవర్గం ఈనెల 23, 24 తేదీలలో అజ్మీర్‌లో నిర్ణయింపగలదని తెలుస్తున్నది.

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ ఆషాఢ శు॥ చతుర్దశి
1954 సం॥ జూలై 15 గురువారం
శు॥ చతుర్దశి 6-1 పూసా 24-21 వర్జ్యం 9-27 ల 11-7 కు.
శు॥ పూర్ణిమ జూలై 16 శుక్రవారం
శు॥ పూర్ణిమ 5-59 ప్రథమ రా 5-26 ఉ పా 24-38 వర్జ్యం 8-26 ల 10-8 కు. రా వ 4-84ల.

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యొసరించిన పనపక యుత్రియము తన సుపంబున కగు దా పొరంబున పనిచేయుటనికి పరాయణము పరమపదస్థపతకములెల్లన్-(మహాభారతము)

శ్రీ జయ సం॥ ఆషాఢ శు॥ చతుర్దశి
గురు వా రం

ప్రభుత్వబాధ్యత

ఆంధ్ర రాష్ట్రంలో ఒక ప్రాంతానికి ఎప్పుడూ అనావృష్టి బాధ. మరొక ప్రాంతానికి తరుచు అతివృష్టిబాధ. గోదావరి, కృష్ణ, పెన్న, తుంగభద్ర, వంశధార నదుల జలాలను సద్వినియోగం చేసుకోకలిగిన రాష్ట్రానికి ఈ రెండు బాధలనుంచి విముక్తి లభించగలదు. ఈ నదీజలాల సద్వినియోగ కార్యక్రమం పూర్తి కావడానికి రెండుమూడు దశాబ్దాలు పట్టవచ్చును. ఈలోపున తాత్కాలికమగు చర్యలనైనా తీసుకోవడం అవసరం. అధికారులు ఈ చర్యల విషయమై తగినంత శ్రద్ధ తీసుకుంటున్నట్లు కన్పించదు. రాష్ట్రంలోని వివిధ జలాశయాలా లేర్పడి కొన్ని దశాబ్దులయ్యెనవి. ప్రతివంపత్సరము కొంతమేరకు ప్రాయంగా కొన్ని మరమ్మతులు జరుగుతూ వుండవచ్చును. ఆ సందర్భములలో అధికారులు ఈ జలాధారముల స్థితిని శ్రద్ధగా గమనించుతూ వచ్చిన కాల్వలకు గండ్లుపడ్డం, అప్పర్ డిక్ట్ గోడలు కూలడం కొంతవరకైనా నివారింపబడి గలవు.

ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లాలో పడిన విపరీత వర్షం వల్ల పీలూరుకాల్వకు పదిచోట్ల గండ్లు పడినవి. భీమడోలు అక్విడక్టు గోడ ధ్వంసమైపోయినది. ఇందువల్ల దాదాపు ఎనభై వేల ఎకరాల వరిపైరు దెబ్బతిన్నది. నాటిన మొక్కలు కొట్టుకు పోయినవి. పొలాల్లో నీరు పూర్తిగా తీసిపోలేదు. నీరు తగ్గినతర్వాత తిరిగి సాగుపనులు ప్రారంభించడానికైనా అవకాశం వున్నట్లు కన్పించదు. కాల్వలకుపడిన గండ్లు పూడ్చినగాని తిరిగి నీరు వదలడానికి సావకాశంలేదు. పొలాలు జలమయం కావడం, కాల్వలు పట్టిపోవడం చాలా అసాధారణపరిస్థితి. ఏలూరుకాల్వకుపడినగండ్లను పూడ్చిమరమ్మతులుపూర్తిచేసినప్పటికీ భీమడోలు అక్విడక్టు గోడను తిరిగి నిర్మించినగాని ఆ ప్రాంతంలో మళ్లీ నాట్లు వేయడం సాధ్యంగాదని తోచుచున్నది. అక్విడక్టుకు ఎగువనూ, దిగువనుకూడా అడ్డకట్టలుచేసి నీటి పారుదలను అడుపునం దుంచవలసివచ్చును. ఈ విధంగా కాల్వగతిని జాత్కాలికంగా మార్చి ఈ ఎనభై వేల ఎకరాలకు తరుణంలో నీరు లభించజేయడం అంత సులభమైన పనిగాదు. ఈ మరమ్మతు పనులలో భీమడోలు అక్విడక్టు గోడ నిర్మాణానికి అగ్రస్థానం ఇవ్వవలసివుంటుంది. ఈనిర్మాణ కార్యక్రమం ఈ వరికి ప్రారంభమై యుండవలసినది. ఇప్పటికీ ప్రారంభింపబడని పక్షంలో వెంటనే ఈ పనిని ప్రారంభించాలి.

ఈలోపున దెబ్బతిన్న ఎనభై వేల ఎకరాలకు కావలసిన నారును సేకరించడంలో వ్యవసాయాధికారులు రైతులకు సహాయపడవలసి యుండును. మరమ్మతులు పూర్తిఅయ్యేవరికి నాటుమొక్కలు లభింపక పోయిన, విశాలంలో నాటు వేయవందువల్ల పంట దెబ్బతిన వచ్చును. వర్షం దెబ్బతిన్న భూములకు తిరిగి నారుమొక్కలు సమకూర్చే సందర్భంలో వ్యవసాయశాఖాధికారులు ఈ సమస్యను శ్రద్ధగా పరిశీలింపవలసి యుండును.

పశ్చిమ గోదావరిజిల్లాలో సంభవించిన ఈ దుస్సంఘటనలను నీటి పారుదల శాఖవారు ఒక హెచ్చరికగా తీసుకొని రాష్ట్రంలోని ప్రధానమైన కాల్వల గట్టుల స్థితిని పరిశీలించి అవసరమైనచోట్ల గట్లను బలిష్టం చేయడం అవసరం. కృష్ణా నది ఆనకట్టకు గండ్లుపడిన సందర్భంలోనే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోని జలాధారాల స్థితిగతులపై సమగ్ర పరిశీలన చేయించి యుండవలసినది. అట్టిది జరుగనందువల్లనే ఇట్టి ప్రమాదాలు సంభవిస్తున్నవి. ఇప్పుడైనా రాష్ట్రప్రభుత్వం ఈ విధమైన సమగ్ర పరిశీలనను జరిపించుటకు వెంటనే చర్యలు తీసుకోగలదని ఆశిస్తున్నాము.

సహకారగృహనిర్మాణ సంఘాలు

సభ్యులు తమ డబ్బుతో కట్టుకోడానికి అనుమతి

కర్నూలు, జూలై 14: సహకార గృహనిర్మాణ సంఘాలలో సభ్యులుగా వున్నవారిలో ఎవరైనా సంఘం నుండి డబ్బు తీసుకోకుండా, తమ స్వంత డబ్బుతో, సొసైటీ ప్లానులు సమూనాల ప్రకారం, యిళ్లు కట్టుకొనేందుకు ప్రభుత్వం అనుమతి యిచ్చింది. అయితే అలా యిళ్లు కట్టుకొనేవారు, తమ కట్టడం పనిపై గృహనిర్మాణ సంఘం అజ్మాయిషీని అంగీకరించాల్సి ఉన్నది.

ప్రస్తుతపు పైలాలప్రకారం, గృహనిర్మాణసంఘంతో నిమిత్తంలేకుండా, తమంతి తామే స్థలాలు సంపాదించుకొని ఉంటే, సహకార సంఘంలో సభ్యులుగా వున్నప్పటికీ అలాంటివారు తమ సొంత డబ్బుతో యిళ్లు కట్టుకొనవచ్చు. అయితే సొసైటీ ద్వారా స్థలం పొందినవారు సదరు స్థలంలో యిళ్లు కట్టుకోదలిస్తే, అందుకు ప్రభుత్వం నుండి ఋణమేమీ తీసుకోదలచకపోతే, అయింటికి యయ్యే ఖర్చు, యావత్తుమొత్తంగానగాని లేదా డైరెక్టర్లు నిర్ణయించే వాయిదాల మీదగాని సహకార సంఘానికి చెల్లించాలి అంటే సొసైటీ ద్వారా స్థలాలు పొందిన సభ్యులు తమంతి తాము యిళ్లు కట్టుకొనే వీలులేదు. ఈ విషయమై ప్రభుత్వం తమకు అందిన విజ్ఞప్తులను పరిశీలించి అది సబబుగా వున్నట్లు అభిప్రాయపడింది. సహకార గృహనిర్మాణ సంఘం నుండి అప్పుకోరకుండా, తమ డబ్బుతో సంఘం నిర్ణయించిన ప్లానులు, డిజైన్ల ప్రకారం, సంఘం అజ్మాయిషీకి ఒప్పుకొని యిళ్లు కట్టుకోదలచిన సభ్యులకు అలాంటి స్వేచ్ఛ యిచ్చేందుకు వీలుగా సహకార గృహనిర్మాణ సంఘాల బైలాలను సవరించవలసిందిగా ప్రభుత్వం సహకార సంస్థల రిజిస్ట్రారుకు ఈ తరుణ చేసిరి.

హైద్రాబాదులో జిల్లా కిసాన్ సంఘాలు

బోర్డు నిర్ణయం

హైద్రాబాదు, జూలై 18: అఖిల భారత కాంగ్రెసు సంఘం కార్యదర్శులకు మేరకు జిల్లా సంఘాలను ఏర్పాటు చేయడానికి హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కిసాన్ బోర్డువారు తీర్మానించారు.

కిసాన్ సంక్షేమానికై రాజకీయేతర ప్రాతిపదికమీద పాటుపడుతున్న రాజకీయేతర స్వచ్ఛందసంస్థలతో ఈ కిసాన్ బోర్డు సహకారం నెరపవచ్చునని కూడా నిశ్చయించబడింది.

జిల్లా సంఘాలు ఆగస్టు అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశానికి ముందే ఏర్పడగలవనీ, ప్రాంతీయ మహాసభ అక్టోబరులో జరుగగలదన్న ఆశాభావాన్ని కూడ బోర్డువారు వెల్లడించారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్రంలో పంచవర్షప్రణాళిక వ్యయం దాదాపు 4 కోట్లు పెరుగుదల

5471 లక్షలనుంచి 5865 లక్షలకు హెచ్చింపు

కొత్త స్కీములుచేర్చి అంచనాలను సవరణ చేసిన ఫలితం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, జూలై 14 ఆంధ్రలో పంచవర్ష ప్రణాళికకు కేటాయించబడిన మొత్తాన్ని 54 కోట్ల 71 లక్షల రూపాయలనుంచి 58 కోట్ల 65 లక్షల రూపాయలకు పెంచారు.

ధరలు పెరగడంవల్ల పంచవర్ష ప్రణాళికలోని కొన్ని అంచనాలను సవరించడంవల్ల, కొత్తగా కొన్ని స్కీములను ప్రణాళికలో చేర్చడంవల్ల, ఇదివరకేవున్న కొన్ని స్కీములను విస్తృతం చేయడంవల్లా మరికొన్ని సవరణల కారణంగానూ ఈ విధంగా ప్రణాళిక మొత్తానికి కేటాయించబడిన డబ్బును పెంచవలసివచ్చింది.

అసలు వివరాలివి:

స్కీములు	1954-55 లో కేటాయించిన డబ్బు లక్షలలో	1955-56 లో కేటాయించవలసిన డబ్బు లక్షలలో
అడవుల రోడ్లు	0.9	0.9
ఒక్కొక్క రేంజిలో ఒక్కొక్క టిచొప్పున 90 పైలట్లలో అడవుల సముద్ధరణకు	1.62	1.62
ఏజెన్సీ ప్రాంతంలో అడవుల రోడ్లు	1.88	1.88
సాంఘికాభివృద్ధి కార్యక్రమాల కార్యకర్తలకుశిక్షణ	0.12	0.12
కార్మిక సహకారసంఘాలు, అడవుల కూలీ సంఘాలు	0.5	0.5
కృష్ణా రెగ్యులేటర్-కోడ్ బిడ్జి(రెండుసంవత్సరాలకు)	—	156.0
పెంటపాడు కేంద్రంలో చేనికి విద్యలో పోస్టు గ్రాడ్యుయేట్ల శిక్షణ	0.21	0.09
పెంటపాడు ప్రభుత్వ చేనికి ట్రేయినింగ్ స్కూలులో సీనియర్ గ్రేడ్ శిక్షణకుసమానమైన శాఖాశాల నిర్మించడానికి	0.11	0.06
ట్రేయినింగ్ కాలేజీలలో పరిశోధనలు జరిపించడానికి	0.06	0.09
రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ దృశ్య విద్యావిభాగ శాఖ ఎయిడెడ్ గ్రంథాలయాలకు గ్రాంటు	4.65	2.81
ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల	0.47	—
కైఫత్ నోటిసు కోర్టు ప్రవేశపెట్టడానికి	0.4	—
వయోజనులకూ పిల్లలకూ తగిన గ్రంథాలు తయారు చేయించడానికి	2.64	—
ప్రసూతి శిశు సంరక్షణ విభాగాలలో ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడానికి	0.3	—
ఆరోగ్యకేంద్రాలు నెలకొల్పడానికి యాభైమంది కానిటరీ ఇన్స్పెక్టర్లకు శిక్షణఇవ్వడానికి	0.41	0.11
బోదకాలువ్యాధి కంట్రోలు స్కీముకు	2.88	0.98
యాస్ వ్యాధికంట్రోల్ స్కీముకు	7.0225	8.40
పట్టణాలలోనిగృహనిర్మాణసహకార సంఘసభ్యులకు అప్పులు	1.76	—
	70.0	—

ఇందులో 80 లక్షల రూపాయలు (అడ్జస్టుమెంట్) కాతాల సవరణ పద్ధతిలోనూ, మరి 80 లక్షలు అదనంగానూ ఇచ్చారు.

మధ్యరకం, చిన్న ఇరిగేషన్ రూపాయలు కాక ఇప్పుడు పైన స్కీములకు అయిదుకోట్లరూపాయలూ పేర్కొనబడిన విషయం పంచవర్ష కోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు పదిం ప్రణాళికలోని వివిధ కార్యక్రమాలకు తికీ లోగడ కేటాయించబడిన కోటి ఈ విధంగా డబ్బు కేటాయించారు.

'విద్యావిధానంలో చాలా పెద్ద మార్పే అవసరం'

—నెహ్రూ అభిభాషణ

అలహాబాద్, జులై 13: దేశంలోని ప్రస్తుత విద్యావిధానంలో 'చాలా పెద్ద మార్పు' అవసరమని ప్రధాన మంత్రి నెహ్రూ నేడిక్కడ అన్నారు.

అలహాబాదు విశ్వవిద్యాలయోపాధ్యాయుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుత విద్యావిధానం నిరర్థకమైన వ్యక్తులను తయారుచేయటానికి ఎంత వరకు ఉపకరిస్తున్నదా అన్న దే తమను యిప్పుడు పట్టిస్తున్న సమస్య అనీ, విద్యార్థులు ప్రయోజనకారులైన పౌరులుగా తయారులయ్యేటందుకు వలసిన గుణగణాలను సమకూర్చటమే విద్య పరమార్థమనీ, జ్ఞానాభివృద్ధి ప్రబల గుణగణాలమీదే ఆధారపడి వుంటుందనీ అక్కడే విద్య ప్రవృత్తి వస్తుందనీ ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాలలో విద్యార్థులు ప్రవర్తన అసంతృప్తికరంగా ఉండటం గురించి మాట్లాడుతూ, సత్ప్రవర్తన అంటే అణకువగా కాదనీ, విద్యార్థులు అభిప్రాయం కాదనీ, విద్యార్థులలో కొంత చిలిపితనం అవసరమేననీ, వారు చిలిపిగా వుంటే తమకభ్యంతరంలేదనీ, కాకపోతే ప్రవర్తనా ప్రమాణం తగ్గిపోవటం, నేరాభిరుచి ప్రబలటం మటుకు తాము ఒప్పరనీ నెహ్రూ అన్నారు. ప్రవర్తనా ప్రమాణాలు సంరక్షించే స్థానాలు విశ్వవిద్యాలయాలేననీ, నేరాభిరుచులకూ వాటికీ పొద్దరురనీ, విశ్వవిద్యాలయమనేది నేరాభిరుచిని నిర్మూలించలేకపోయిందంటే అసలు దానిలోనే ఏదో లోపం వుందన్నమాట అనీ కూడా ఆయన అన్నారు.

పశువైద్యకళాశాలకు 23 మంది ఆంధ్ర విద్యార్థులు

బాపట్ల, జూలై 13: మద్రాసు పశువైద్యకళాశాలలో ఆంధ్రకు ప్రత్యేకించబడిన స్థానాలకు 124 దరఖాస్తులు వచ్చాయి. కళాశాలలో చేర్చుకొనే విద్యార్థుల నిర్ణయం పూర్తిఅయి, జాబితా నిన్న సాయంత్రం ప్రకటించబడింది. మొత్తం 28 సీట్లలో రాయలసీమకు 7, కోస్తాంధ్రలోనికి 16 ఇవ్వబడ్డాయి. (స్వ. వి.)

అణుయంత్రాలతో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

చట్టంగా పరిణమించాలని అమెరికన్ సంఘం సిఫార్సు

వాషింగ్టన్, జూలై 13: అమెరికా జలాంతర్గామి 'నాటిలస్'కు అమర్చిన సమూనా అణుశక్తి యంత్రాలు ఇదివరకే విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేశాయనీ ఈ విద్యుచ్ఛక్తితోనే "నాటిలస్"ను పూర్తివేగంతో నడపడం సాధ్యపడిందనీ ఇవాళ ప్రకటన వెలువడింది.

ఈ ప్రకటనను అంతర పార్లమెంటరీ అణుశక్తిసంఘంవారు తయారుచేశారు.

ఈ ఘనవిజయంద్వారా, అణుశక్తి చట్టం (1946) ని తగినవిధంగా సవరించగోరే ఒక చిత్తుబిల్లును అమెరికన్ కాంగ్రెసుకు సిఫార్సు చేయ డానికి ఈ సంఘంలోని 18 గురు సభ్యులూ ఏకగ్రీవంగా నిర్ణయించారు.

అణుశక్తిరంగంలో సర్వ కార్యకలాపాలకూ ప్రాతిపదిక అయినటువంటి ఈ చట్టంలో తగు మార్పులు చేయవలసిందని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఇదివరకే కోరారు.

ఈ కాసవాన్ని సవరణచేస్తే, ఈ మూడవశక్తిని పారిశ్రామిక రంగంలో ప్రవేశపెట్టడానికి సువిస్తృత అవకాశం ఏర్పడుతుంది. అంతేకాక అణువిచ్ఛేదానికి సంబంధించిన విషయాలను అంతర్జాతీయంగా పరస్పరం తెలియచేసుకోడానికి కూడా అవకాశాలు హెచ్చుతవి.

అంతర పార్లమెంటరీ అణుశక్తి సంఘాధ్యక్షుడు స్టర్లింగ్ కోల్, ఈ కాసవాన్ని సృష్టించినవారికి తోడ్పాటు అర్పిస్తూ నేటి పరిస్థితులు మారాక్షే, ఈ తరం వారు సాధించిన ఈ సవక్తి, మన పూర్వుల ఊహలకు వేటికీ అందనంతటి విధ్వంసకరమైన దవగలదని తోస్తున్నదన్నారు.

ఇప్పుడు అమెరికన్ కాంగ్రెసుకు దీన్ని గురించిన బిల్లు చిత్తు ప్రతిని మేము సిఫార్సు చేస్తున్నాం. అణుశక్తి విధ్వంసకారి కాకుండా, మానవజాతి సేవకు నియుక్త మవగలదని విశ్వసిస్తున్నాం అని ఆయన అన్నారు.

అణుశక్తి సంఘంవారు ఆమోదించిన ఈ బిల్లులో యీ క్రింది అంశాలు ఉన్నవి.

1. అణుశక్తిని శాంతిప్రయోజనాలకై వినియోగించడానికి సంబంధించిన విషయాలపై ఒప్పందాలు కుదుర్చుకోడానికిగాను కొన్ని దేశాలతో సంప్రతింపులు ప్రారంభించడానికి అమెరికా ప్రభుత్వానికి అధికారము ఇవ్వడం, ఈ అంశాన్ని ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ ప్రతిపాదించారు.

2. ఇట్టి ఒప్పందంపై సంతకం చేసిన వారికి, అణుశక్తిలో పరిశోధనలకుగాని, శాంతి ప్రయోజనాలకై అణుశక్తి అభివృద్ధికర వినియోగానికిగాని, అవసరమైన విచ్ఛేదనీయ పదార్థాలను బదిలీచేయడానికి ప్రభుత్వానికి అధికారమివ్వడం.

3. ఒక దేశానికిగాని ఒక ప్రాంతీయ రక్షణ వ్యవస్థకుగాని అణ్వస్త్రప్రయోగాది విషయాలకు సంబంధించిన రహస్యాలు తెలియచేయడానికి అమెరికా ప్రభుత్వానికి అధికార మివ్వడం.

4. విచ్ఛేదనీయపదార్థాలను వినియోగించడానికి ప్రయోగపరిశ్రమదారులకు అనుమతులు జారీచేసే అధికారం అణుశక్తి సంఘానికి ఇవ్వడం.

విజయవాడ రేడియో సలహా సంఘం

న్యూఢిల్లీ, జూలై 14: విజయవాడ రేడియో కేంద్రానికి చెందిన కార్యక్రమాలసలహాసంఘంలో పార్లమెంటు సభ్యుడు పి. ఎస్. రాజగోపాలనాయుడుగారు సభ్యుడుగా నియమించబడినారని కేంద్రప్రభుత్వ బ్రాడ్‌కాస్టింగ్ శాఖ నేడు ప్రకటించింది.

అర్హకుల ఈనాములు

ఒప్పందాన్ని అమలు జరపడానికి సన్నాహాలు

మద్రాసు, జూలై 11: అర్హతులకు-ప్రభుత్వానికి వచ్చిన ఈనాదారులో ఆంధ్ర ఆడ్వొకేట్ జనరల్ సమక్షంలో జరిగిన ఒప్పందం అమలుజరుపబడువచ్చునని, అందుకు భిన్నంగా వచ్చిన వారు ఆధార రసీదులనీ అధికారమద్రాసులో విచారించగా తెలిసింది. కొన్ని అర్హకులు కనీస పరిమితి రూ: 1200/ ఈ దాయం వచ్చే భూములను పూర్తిగా మినహాయించాలనీ, 900/- మరీ తక్కువనీ దేవాదాయ మంత్రిగారికి విన్నవించినట్లు తెలుస్తోంది.

పుదుచ్చేరిలో ఫ్రెంచి స్వాతంత్ర్యోత్సవం

సాయుధ పోలీసులఅండ

పుదుచ్చేరి, జులై 14: ఫ్రెంచి ప్రజావిప్లవ ప్రథమ జయసూచకమయిన బాస్టిల్ దినోత్సవం ఈ పేట ఇక్కడ జరపబడ్డది. అయితే సాయుధ పోలీసులు దట్టించిన తుపాకులతో నగరమంతా తిరుగుతూ ఉన్నారు. విలీనీకరణోద్యమవాదులు ఉత్సవాలను భగ్నపరుస్తారేమోనని ఈ కట్టుదిట్టాలు చేయవలసి వచ్చినట్లు చెప్పబడుతున్నది. అయితే పరిస్థితులు చాలా బిగువుగా ఉన్నందువల్ల ప్రతి ఏటా అధికారులు ఏర్పాటు చేస్తున్న బాల్ డూండాన్సు రద్దు చేయబడ్డది.

దానికి తగినట్లే నగరంలో ఎక్కడ ఉత్సాహమే కనిపించలేదని యు. పి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నాడు.

ఈ ఏడు ఉత్సవాల్లో మరొక విపరీతంకూడా జరిగింది. బాస్టిల్ దినోత్సవాల్లో ఫ్రెంచి గవర్నర్ భవనం మీద ఫ్రెంచి, భారతీయానీయన పతాకాలు పక్క పక్క సమానఎత్తులో కొన్ని ఏళ్లనుంచీ ఎగురవేయబడేవి. కాని ఈ ఏడు మాత్రం రెండు స్తంభాలకూ ఫ్రెంచి పతాకమే కట్టబడ్డది.

అట్లాగే, ఎంతకాలంనుంచో బాస్ హాలుమీద ఎగరవేయబడుతున్న భారత పతాకాన్ని కూడా అధికారులు ఎగురవేయలేదు.

అయితే ప్రజలుమాత్రం రెట్టింపు పట్టుదలతో పీలియనచోట్లలోనల్లా, కెట్లమీదా, ఎలక్ట్రిక్ స్తంభాలమీదా, భారతజండాల నెత్తారు. దీనికి ఫ్రెంచి ఇండియన్ పోలీసులు నుండిపడి, వెంటనే తీసివేశారు.

పుదుచ్చేరికి 8 మైళ్ల దూరంలో ఉన్న ముత్యాలపేటలో ఫ్రెంచి ఇండియా కాంతిదళకులు భారత పతాకాన్ని ఎగురవేసి ఫ్రెంచి సామ్రాజ్యవాదపు బొమ్మను తగలబెట్టారు.

ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టు పార్టీ నిషేధం ఇప్పటికీ తొలగకపోగా, కార్మిక కౌన్సిల్ జనరల్ యుద్ధ స్మారక చిహ్నానికి పూలమాల సమర్పించారు.

మహాహేకి అపారపదార్థాల కొరత

పారిస్, జూలై 14: మలబారు తీరంలోవున్న ఫ్రెంచిఇండియా స్థావరం మాహేలో అపారసప్పయిలు ఇంకా కొద్దిరోజులకు మాత్రమే సరిపడేట్లుగా ఉన్నవని ఫ్రాన్స్ ప్రెస్ ఏజన్సీ నిన్నరాత్రి పుదుచ్చేరినుంచి తెలియజేసింది. జూన్ 18వ తేదీన విలీనోద్యమవాదులు రోడ్డుని తెగగొట్టటంతో భూమార్గాన సప్లయిలు ఆగిపోయినవి. మాన్సూన్ వానలవల్ల సముద్రమార్గాన సప్లయిలు రాకుండా నిలిచిపోయినవి.

ఖంజర్ల పంపిణీ

కొన్ని సూచనలు

విజయవాడ, జూలై 10: ప్రభుత్వ ఖంజర్ల పంపిణీ విధానంలో కొన్ని లోపాలు గలవని విమర్శిస్తూ కృష్ణా జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వల్లభశోభనాద్రీశ్వరరావుగారు యీలా ప్రకటిస్తున్నారు:

ఒకరైతు భూమిలేని పేదవాడు కాకపోయినా, అతని భూమికి చేరువగా అతనికి వీలుగా అక్కడక్కడ వున్న భూములు ఎకరానికి మించకుండా అతనికి యివ్వవచ్చునవడం, కూగా పారదర్శకమైన కృష్ణా డెల్టాలోని చిన్న చిన్న ముక్కలుగా అక్కడక్కడ మిగిలిన భూములన్నిటిని భూస్వాములకే కట్టపెట్టే అవకాశాన్నిస్తున్నది. పేదవారు సాగుచేసే బంజర్లు రాజకీయ బాధితులకివ్వకుండా ఆభూములను పేదవారికే యివ్వాలని ప్రజానీకం ఆందోళన చేయాలి."

సాకసూర్య చంద్రరాజుగారి విజ్ఞప్తి

విశాఖపురం నుంచి ఆంధ్ర ప్రజాకిసాన్ కూలీ కాంగ్రెసు అధ్యక్షుడు సాకసూర్యచంద్రరాజు గారిలా విజ్ఞప్తి చేస్తున్నారు:

ప్రభుత్వం బంజర్లపంపిణీలో చేసిన మినహాయింపులు మినహాయిస్తే మిగిలేది వ్యవసాయకూలీలకు శూన్యమని చెప్పవచ్చును. ఉద్యోగుల, భూస్వాముల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వచ్చును. ఈ క్రింది సూచనలు గమనించ గోరుచున్నాను.

బంజర్లు ఆక్రమించుకొన్న నిరుపేద శివాయి జమాదార్లను శాశ్వతాధికారులనైనా తొలగించరాదు. ప్రభుత్వం పట్టిన పరిమితికి మించిన భూమిగల వారు బంజరువుచితముగానగాని ఖరీదుకు గానిపొందుటకువీలులేదు. ఉపయోగంలేని చెర్వులు, చెర్వు గర్భాలు, బాటి ముందు గల స్థలాలు, రిజర్వు, బాన్ రిజర్వు అడవులు మున్నగు వాటిగూర్చి ప్రభుత్వం పునరాలోచించి వుపయోగంలేనివాటిని సబ్‌డివిజన్ చేయించి పంచాలి. నిరుపేద లాక్రమించుకొన్న భూములను రాజకీయబాధితులకిచ్చారు. వాటిని తిరిగి శివాయి జమాదార్లకివ్వాలి. జమీందారీ గ్రామాల్లో చెర్వు గర్భాలు, బంజర్లు మున్నగునవాటికి జమీందారు లిచ్చిన పిటాపా పట్టాలు రద్దుచేసి పేదలకు పంచాలి. బంజర్ల పంపిణీ చుట్టుకుల పరిష్కారానికి జిల్లా కమిటీలను ఒక రాష్ట్ర కమిటీని యేర్పాటుచేయాలి."

సంపాదకునకు లేఖలు

కళాశాలల్లో సీట్ల కొరత

ఆర్యా, కళాశాలలు తెరచి దాదాపు మూడువారములైనను ఇంకా వందలమంది విద్యార్థులు సీటులేక గుంటూరులో నానా అవస్థలు పడుతున్నారు. ఇట్లు బాధపడుతున్న వారిలో పెక్కుమంది అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలవారు. వీరిలో నూటికి 65 మార్కులు వచ్చినవారు కూడ లేకపోలేదు. మార్కులుపైనలు ఉత్తీర్ణులయినాము కదా అను మితిమీరిన నమ్మకమును సహితము విద్యార్థులు పొందలేక పోవుటకు కారణము ఈ సీటు కొరతయే. గుంటూరులో మూడు కళాశాలలున్నవి. ఈ సంవత్సరము కొత్తగా యూనివర్సిటీ వారు ఇంటర్‌లో 600 మంది కంటేనూ, డిగ్రీ కోర్సులలో 275 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకొనరాదని ఒక నిబంధన ప్రవేశపెట్టారు. ఈ సీట్లు మొదటి రెండు మూడురోజులలోనే పూర్తి అయిపోయినవి. గుంటూరు జిల్లాలోని కళాశాలలన్నిటిలోను సీట్లు అయిపోయినట్లే. ఇద్దరు స్త్రీల కళాశాలలో గూడ సీట్లు లేక విద్యార్థినీ సోదరీమణులు చాలా బాధపడుతున్నారు. గవర్నమెంటు స్త్రీల కళాశాలలో ఇంకా కొన్ని సీట్లు పెంచనిచో యూనివర్సిటీవారు స్త్రీలకు విద్య అవసరము అని భావించినట్లగును.

స్థానిక హిందూ కళాశాలలో సీట్లు హెచ్చింపు అవసరం గురించి కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వల్లభశోభనాద్రీశ్వరరావుగారు వైస్‌చాన్సలర్ శ్రీ వి. యస్. కృష్ణగారికి విన్నవించారు. కృష్ణగారు ఆ విషయం ఆలోచిస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది.

యూనివర్సిటీవారు ఈ పరిస్థితిలో కనీసం కొంతవరకైనా సీట్లు పెంచి విద్యార్థులు పున్నతి విద్యాభ్యాసమునకు తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాము:

గుంటూరు. కె. రోశయ్య,

* * *

తంతి ప్రసార కేంద్రాలలో స్థానిక కార్యక్రమాలు

ఆర్యా, రాజమండ్రి పురపాలక సంఘంవారు తంతి ప్రసారకేంద్రం స్థాపించినదినొకటిలు రాష్ట్రమంత్రులు, గవర్నరూ, భారత ఉపాధ్యక్షులు, యింకా తదితర ప్రముఖులు వచ్చినప్పుడు, ఇతర ముఖ్య స్థానిక కార్యక్రమాలకు, విద్యార్థులకు, గాయకులకు తమ సంగీతసాహిత్య ప్రవీణతను పట్టణ ప్రజలకు ప్రసారంచేసే అవకాశములు కలుగజేస్తూఎన్నో విధాల ఉపయోగపడుతూ వచ్చింది. ఆంధ్ర తంతి తపాలాశాఖ డైరక్టరుగారి ఉత్తరవు ప్రకారం ఒక్క రేడియో వి. వి. సి. వార్తల కార్యక్రమాలు తప్ప తదితర స్థానిక కార్యక్రమాలుగాని, ప్రకటనలుగాని చేయకూడదని ఉత్తరువు జారీ అయిన దగ్గర్నుంచీ, స్థానిక కార్యక్రమములు ప్రసారములను ఆపివేశారు. ఈ విషయం గురించి లోగడ భారతప్రభుత్వ సమాచార ప్రచార శాఖామాత్యులకు పురపాలక సంఘ కౌన్సిలరొకరు ఒక విజ్ఞప్తి పంపబడినది. కాని దాని కింతవరకూ సమాధానం రాలేదు. ఈ విషయంలో పుర ప్రజలంతా చాలా ఆసంతృప్తులై యున్నారు. ఇది ఒక్క రాజమండ్రి పుర ప్రజలకే సంబంధించిన విషయం కాదు. దేశంలో పురపాలకసంఘాలు నిర్వహిస్తున్న అన్ని తంతి ప్రసార కేంద్రములకు యిటువంటి నిషేధం జరిగినందువల్ల ఆయా పుర ప్రజలు చాలా నిరాశకు లైనట్లున్నారు. సమకూ భారతప్రభుత్వ సమాచార ప్రచార శాఖవారు ఈ విషయం గమనించి వెంటనే స్థానిక కార్యక్రమాలకు అనుమతి యివ్వవలసినదిగా పుర ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను.

రాజమండ్రి, ఉప్పాడ రామచంద్రారెడ్డి.

* * *

హోమియో వైద్య విచారణ సంఘం

ఆర్యా, హోమియో వైద్యాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చెయ్యడానికి మాజీ న్యాయమూర్తి సోమయ్యగారి అధ్యక్షతన ముగ్గురు సభ్యుల సంఘాన్ని ఆంధ్ర ప్రభుత్వం నియమించింది. సెప్టెంబరు నెలాఖరులోగా నివేదిక పంపించమని ప్రభుత్వం ఆ సంఘాన్ని కోరింది. కాని, ఆ కమిటీ ప్రధాన కేంద్రం మద్రాసుగా నిర్ణయించడం సమంజసంగా లేదు. ఆయుర్వేద వైద్యాభివృద్ధి కార్యక్రమ పరిశీలనకు నిర్ణయించబడిన సంఘం యొక్క ప్రధాన కేంద్రం విజయవాడగా నిర్ణయించారు. అదే విధంగా హోమియో వైద్యాభివృద్ధి సంఘం యొక్క ప్రధాన కేంద్రంగా కూడా విజయవాడనే నిర్ణయించాలి. హోమియో వైద్యాభివృద్ధికి సూచనలు చేయనున్న ఈ సంఘంవారు ఒక చోటనే వుండి విచారణ జరపడం కంటే ఆంధ్రలో కొన్ని ప్రాంతాల కయినా వెళ్లి ఆయా జిల్లాలలోని ప్రముఖ వైద్యులను, హోమియో వైద్య సంఘాలనూ విచారించి నివేదికను తయారు చేయడం సమంజసం. ఇందుకు సోదర వైద్యులు, వైద్య సంఘాలు కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాజమండ్రి, ముత్తేని శ్రీరంగాచార్యులు.

తిరుత్తణిలో జిల్లా మునసబు కోర్టు

ఆర్యా, చిత్తూరు జిల్లాలోని తిరుత్తణి, పల్లిపట్టు తాలూకాలలోని గ్రామాలు పోలింగరు జిల్లా మునసబు కోర్టు అధికార ప్రాంతంగ వుండేవి. ఆంధ్రరాష్ట్ర స్థాపనతో యీ రెండు తాలూకాలు చిత్తూరు జిల్లా మునసబు కోర్టుకు మార్చబడినవి. ఈ గ్రామాలు చిత్తూరుకు సుమారు 80 మైళ్ల దూరంలో కలవు. ఒకసారి కోర్టుకు

ఇతరులజోక్యాన్ని ఆసియా ఏమాత్రం సహించదు

అలహాబాద్ విశ్వవిద్యాలయ అధ్యాపకుల సభలో ప్రధాని నెహ్రూ అభిభాషణ

అలహాబాద్, జులై 13. అంతర్జాతీయ రంగంలో జరిగిన పరిణామాల్ని గురించి ఆసియా జాగరితం కావటమనీ, శతాబ్దాల తరబడి పారతంత్ర్యంలో పడివుండిన ఈ దేశాలలో ఇప్పుడు నవజీవం అరంభం అయిందనీ, ఎవరైనా ఇప్పుడు ఆసియా ప్రజలపై తమప్రభావం చూపాలంటే వారి విముక్తికి తోడ్పడటం ద్వారానే సనీ, మరో రీత్యా అయితే ఆ ప్రజలు వ్యతిరేకులవుతారనీ ప్రధానమంత్రి నెహ్రూ నొక్కిచెప్పారు.

అలహాబాదు విశ్వవిద్యాలయోపాధ్యాయుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితి, ఆసియా దేశాల, ప్రపంచ పూర్వ చరిత్ర, వాటిసంబంధం గురించి సింహావలోకన చేశారు. ఆయన ఇలా అన్నారు: నేడు ఆసియా పూర్తిగా మేల్కొన్నది. సాంఘిక ఆర్థికరంగాలలో ముందడుగు వేయాలని సమధిక ఉత్సాహపడుతుల దూపుతున్నది. ఆసియా ప్రజలకేలనూ, ఆసియాలనూ పూర్తిగా అవగాహన చేసుకోవలసిన, ఇతరుల జోక్యం ఎంతమాత్రం లేకుండా వారి భవితవ్యాన్ని వారే రూపొందించుకోవలసిన సమయం వచ్చింది. ఇప్పుడు ప్రపంచంలో భావి చిత్రం గావుంది. ఎటు చూసినా వైరుధ్యాలు, కలతలు, సంఘర్షణలు, అసీమితం కనపడుతున్నాయి. రాజకీయాలు చాలా నీచ స్థితికి దిగిపోయాయి. అందుచేత రెండుముఠాల రాజ్యాలు, దండిగా ఆయుధాల సమకూర్చుకొని ఎదురెదురైనట్లున్నాయి. పరస్పరం మాట్లాడటం కూడా కష్టంగా వుంది. పరస్పరం బదరికెత్తివ్వంతో, అనుమానంతో, అనుమానం కలిగి సహిస్తూ చుకుంటున్నాయి. ప్రపంచ రంగంలో ఇంతి ఘోరకవి ఎన్నడూ లేదు.

ఈ వైరుధ్యాన్ని అవిశ్వాసాన్నీ తగ్గించి, దేశాలమధ్య సమరసభావం కలిగించటం ఎట్లా అన్నది తెలియకుండావుంది. అయినా భారతదేశ ప్రధానాశయం అదే. ఇతరుల మాదిరిగా మనం కూడా కాలకార్పణ్యాలతో కొట్టుకుపోతాం. వివిధసమస్యలను వీరావేశంగా, తీవ్రంగా సమాలోచిస్తాం. మనకు పద్ధతులూ పద్ధతులూ వున్నాయి. అహింసాయుతమైన గాంధేయపద్ధతులు, అవి శాంతియుత పద్ధతులు. వాటి ప్రయోజనం మనం చూసేస్తాం. మనస్వాతంత్ర్య సమరాన్ని ఆ పద్ధతులలోనే సాగించాం. ఈ పద్ధతుల మూలంగా కొత్త సమస్యలు తలెత్తకుండా ఖచ్చితమయిన ఫలితాలు లభిస్తాయి.

మామూలుగా దేశాలు తమ సమస్యలను యుద్ధంద్వారా పరిష్కరించుకోవటానికి ప్రయత్నించినప్పుడు ఫలితం వారు ఆశించిన దేశానికి భిన్నంగావుంటోంది. ఒకసమస్యను పరిష్కరించే ప్రయత్నంలో వారు మరిన్ని సమస్యలలో చిక్కుకొంటున్నారు. కొగా కష్టాలు తగ్గటానికి బదులు అధికమవుతున్నాయి. ఈ శతాబ్దంలో ప్రపంచం రెండు యుద్ధాలను చూసింది. ప్రతి యుద్ధమూ కూడా యుద్ధకర్తలలో ఒకదానికి గొప్పవిజయం చేకూర్చింది. కాని అది సమస్యలను పరిష్కరించిందా, లేక కొత్తచిక్కులు తెచ్చిపెట్టిందా అన్నది ప్రశ్న. కొత్త కష్టమైన సమస్యలు ఉత్పన్నమైనవన్నమాట నిజం. విజేతలు విజయం పొందాక యుద్ధానికి పూర్వంకంటె అన్యాయమైన పరిస్థితిలో చిక్కుకొన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం గడచిన 8 లేక 6 ఏండ్లలో చాలా అసాధారణ పరిస్థితి గోచరించింది. ఊపిరి పీల్చుకొనే వ్యవధానమూ లేదు. శాంతీ లేదు. ఈ నాడు దేశాలు ఒకదానొకటి యుద్ధానికి సన్నద్ధమవుతున్నవని నిందించుకొంటున్నాయి. అందువల్ల వ్యవహారం మరీ చెడుతోంది. శాంతిస్థాపనే మన లక్ష్యమయినట్లయితే అందుకోసం మనం కృషిచేయాలి. ఇతరుల ఉద్దేశాలను సందేహించటం, మేము శాంతియుతంగానే వున్నాం, ఇతరులు అట్లా వుండటం లేదనటం మంచిది కాదు.

గడచిన శతాబ్దాలలో ప్రపంచం చాలా యుద్ధాలు, విప్లవాలు చూసింది. రష్యావిప్లవం, అమెరికా, ఫ్రెంచి విప్లవాలు. ఈ విప్లవాలు మానవచరిత్రలో చాలా ప్రధాన ఘట్టాలు. కాని వీటన్నింటినీ మించిన విప్లవం పారిశ్రామిక విప్లవం. మిగతా అన్ని విప్లవాలు కలిపి చేసినదానికంటే ఆ ఒక్క విప్లవమూ మానవజీవితాన్ని ఎక్కువగా మార్చివేసింది. ఈ నాడు మనం ఇదివరకటి విప్లవాలకంటే విస్తారమైన విప్లవాలకు సన్నిహితమైవున్నాము. హైడ్రోజన్, ఆటం బాంబులను గురించి వింటున్నాము. ఈ బాంబులు చాలా శక్తివంతమైనవి. విపరీతమైన విధ్వంసం చేయగలవు. ఇవి ఎంత శక్తివంతమైనవంటే ప్రపంచంలోని విజ్ఞానశాస్త్రజ్ఞులలో అత్యున్నతులు కూడా వాటి పరిణామం తెలియజాలరు. ఒకసారి వదలిపెట్టారా ఇక వాటి పట్టుపగ్గాలుండవు. యావన్మానవ చరిత్రలో ఇదొక గొప్ప విప్లవాత్మక ఘటన. వెనుకటి విప్లవయుగానికీ, ఇప్పటి విప్లవయుగానికీ ఇటువంటి భేదం వుంది.

ప్రపంచం ఇటువంటి యుగారంభంలో వుండగా పూర్వపు గాడినుంచి బయటపడకుండా శుష్క ప్రసంగాలు చేసేవారిని చూస్తే నిరుత్సాహపడుతుంది. వారు 19 వ శతాబ్దంలో వ్రాసిన పాఠ్యపుస్తకాలు చదివి ప్రస్తుత పరిస్థితులకు ఆ పాఠ్యపుస్తకాలు, భావాలు అన్వయించ ప్రయత్నిస్తారు. పూర్వకాలంలో వ్రాసిన పుస్తకాలనుంచి మనం చాలా నేర్చుకోవచ్చు. కాని అవి ఈనాడు ఉపకరించవు. మార్క్స్ ఆయన పద్ధతులగురించి చాలామంది మాట్లాడుతూవుంటారు. ఆయననుంచి నేను చాలా తెలుసుకున్నాను. ఆయన చాలా దూరదృష్టిగల గొప్ప వ్యక్తే. అయితే ఆయన 90 ఏండ్లనాడు వ్రాసిన వాటినే యీనాడు గుడ్డిగా అనుసరించాలంటారు. ఆయన అప్పటి కొన్ని పరిస్థితులను చూసి వ్రాశాడు. 20 శతాబ్దపు మధ్యలోనున్న మనదేశానికి ఆయన వ్రాసినది అన్వయించటం ఎట్లా ఉచితమవుతుంది? అట్లా అనటం తెలివితక్కువ. పైగా ఆరీత్యా అదిఅభివృద్ధినిరోధకపంథా. అమెరికాను తీసుకోండి. ఆదేశం మార్క్స్ సిద్ధాంతాలు ఎందుకూ కొరగావని ఋజువుచేసింది. అమెరికా ప్రపంచంలోకల్లా గొప్ప పారిశ్రామిక దేశం అవుతుందని మార్క్స్ ఊహించిఅయినా వుండేడు. అమెరికా ఉత్పత్తిచేసే అపారం సంపదపై నున్న, పేద్కాలలేలను నిర్మాణపంథాలో వినియోగించుకొంటే ఎటి ఫలితం వుంటుందో ప్రత్యక్ష నిదర్శనం. అమెరికాకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో పలుకుబడివుంది అటు రష్యాకూడా త్వరితగతిని ఉత్పత్తిని అధికం చేసుకొంది. ఈరెండు దేశాలూ పారిశ్రామిక రంగంలో ముందుకు పోతూవుంటూనే, రెండూ కూడా అగ్రహావేశ ద్వేషపూరితి వాతావరణంలో వున్నాయి. ఫలితంపూర్తి ప్రతికూలం. ఇదే విచారకరం.

తర్వాత నెహ్రూ భారత చైనా దేశాల నాగరికత, సంస్కృతితత్వము ఆసియా దేశాలలో ఇనివరకు దౌర్జన్య ప్రవక్తి లేకుండా శాంతియుతంగా ఎట్లా వ్యాపించాయో వివరించి ఎన్నడూ ఈరెండు దేశాలూ సంఘర్షణ పడలేదనీ, పైగా ఒకదాంట్లో ఇంకొకటి మిళితమై పోయాయనీ అన్నారు. అయితే ఆమధ్య యీ ఉభయ దేశాలు కొంచెం దూరమైనాయనీ, ఇటీవల సంఘటనలు వాటిని తిరిగి సన్నిహిత పరిచాయనీ, ఈరెండు దేశాలూ మళ్ళీ ఒకదాని సరసను మరొకటి నిలబడ్డాయనీ అన్నారు.

అన్నిదేశాలలో శాంతిపరిస్థితి

భారతదేశ వాంఛిత మని నెహ్రూ

అలహాబాదు, జులై 13: ప్రధాని నెహ్రూలు ఇవ్వాళ తమ నివాసస్థానమైన హాంటేలో ఒక సాంకేతిక పాఠాలకు శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంలో అక్కడ చేరిన జనసందోహాన్ని ఉద్దేశించి ఉపన్యసిస్తూ భారతదేశంలోనూ, అన్యదేశాలలోనూ శాంతి నెలకొనివుండటమే భారతదేశ వాంఛిత మన్నారు.

దేశంలోని 6 లక్షల గ్రామాల స్వరూపం సమాజ, జాతీయచికాసన్నిమిత్తులవల్ల 7 ఏండ్లలో అంటే రెండవ పంచవర్షప్రణాళిక అమలు పూర్తిఅయేసరికి, సంపూర్ణంగా మారిపోతుందన్నారు.

గోవధనుగురించి మాట్లాడుతూ, శాసనంవల్ల దానిని ఆపలేమనీ, ప్రజలలో ఆ విషయమై చైతన్యంకలిగించి, పశుపోషణకు పూనుకొనేటట్టు చేయటం అవసరమనీ అన్నారు. గోవులను పూజించే మన దేశంలోని గోవులు ఇతర దేశాలలో వాటికంటే తక్కువ పాలిస్తాయని విచిత్రమంటూ, బొంబయి ప్రభుత్వం చేసినట్లు గోసంరక్షణకు మంచి సదుపాయాలు చేయాలన్నారు.



ఆంధ్ర హిందీ పరిషత్తు ప్రథమ సమావేశం 12 వ తేదీన విజయవాడలో జరిగినప్పుడు అధ్యక్షుడు బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రసంగించినప్పటి ఫొటో.

హిందీభాషలోకి తెలుగు గ్రంథాల తర్జుమా

ఆంధ్రహిందీపరిషత్తు ప్రారంభిస్తూ గోపాలరెడ్డిగారి సూచన

విజయవాడ. జులై 12: జాతీయ భాషగా హిందీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను గుర్తించి తెలుగు సాహిత్యంలోని గ్రంథాలను హిందీలోకి అనువాదం చేయవలసివుందని శ్రీ బి. గోపాలరెడ్డిగారు నేడిచట ఆంధ్ర హిందీ పరిషత్తు ప్రారంభి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో హిందీలో పోస్టు-గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించాలని కూడా శ్రీ గోపాలరెడ్డి సూచించారు.

పరిషత్తు సమావేశం జయప్రదంగా జరగాలని ఆశీర్వదిస్తూ శ్రీ యు తు ల పట్టాభి, రాధాకృష్ణన్, పట్టాభిరామారావుగార్లు తదితర ప్రముఖ విద్యావేత్తలు సందేశాలు పంపారు.

పాయంత్రం శ్రీ గోపాలరెడ్డిగారు రవీంద్ర సాహిత్యం అనువాదాలు కొన్ని చదివారు.

కార్యవర్గం ఏర్పాటు

విజయవాడ, జులై 13: ఆంధ్ర హిందీ పరిషత్తుకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షులుగ, శ్రీ ఎ. వి. భానోజిరావు, ముక్త్యాల కుమార రాజాగారలు ఉపాధ్యక్షులుగ శ్రీ జి. సుందర రెడ్డిగారు కార్యదర్శిగ శ్రీ ఆయాచితుల హనుమచ్ఛాస్త్రి, మల్లాది శివరాంగారలు సహాయ కార్యదర్శులుగ శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ శ్రీ, గంటి జోగి సోమయాజులు, శంకరరాజు వాయువు వారణాసి రామమూర్తి (రేణు) జి. కృష్ణారావు, పి. వి. రమణారెడ్డి, పి. సత్యనారాయణరాజు, కృష్ణమూర్తి కల్లూరి చంద్రమౌళి, గడియారం శేషశాస్త్రి, పుటపర్తి నారాయణాచారి, తరిమెల నాగిరెడ్డి, తెన్నేటి చలపతిరావు, దవూద్ సాహెబ్, శ్రీమతి ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ, కుమారి శాంతాబాయ్ గారలు సభ్యులుగ కార్యవర్గం ఎన్నుకోబడింది.

పరిషత్తు సంపాదక వర్గానికి శ్రీయుతులు గోపాలరెడ్డి (అధ్యక్షులు) సుందర రెడ్డి (కార్యదర్శి) హైదరాబాదు హిందీ ప్రచార సమితి కార్యదర్శి, శ్రీ కోలచెన్నమ రామకోటేశ్వరరావు, మల్లంపల్లి సోమశేఖర శర్మగారలు ఎన్నుకోబడ్డారు.

పరిషత్తు 1954-55 సంవత్సరానికి రు. 50000/-లకు ఖర్చు అంచనా మంజూరు చేయబడింది. ఇందులో రు 20000/-లు గ్రంథ ప్రచురణకు కేటాయించ బడింది. (స్వ. వి.)

తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ

అధ్యక్షుని ఎన్నికకు 24-న సమావేశం

మద్రాసు, జులై 14: తిరుపతి దేవస్థానం కమిటీ అధ్యక్షుని ఎన్నిక యీ నెల 24-వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరిపిందదానికి కమిటీ సభ్యులు సమావేశాన్ని ఆంధ్రరాష్ట్ర దేవాదాయాల కమిషనరు రెడ్డివారి వెంకటరెడ్డిగారు తిరుపతిలో ఏర్పాటు చేశారు. శ్రీ సోమయ్యగారి పేరు అభ్యర్థిగా ప్రతిపాదించబడుతుందని తెలుస్తోంది.

మద్రాసు, జులై 14: జెకోస్లోవాకియా వాణిజ్యసంఘ ఉపాధ్యక్షులు అడమెక్ గారి అధ్యక్షతన జెకోస్లోవాకియా వాణిజ్య రాయబారవర్గంవారు భారత జెకోస్లోవాక్ దేశాల వాణిజ్య వ్యాపారాభివృద్ధి నిమిత్తం సంప్రతింపులు జరపడానికి మద్రాసు వచ్చారు. నిన్నను మద్రాసు వాణిజ్యసంఘాన్ని చూశారు. ఇవాళ ఆంధ్ర వాణిజ్య సంఘ ప్రతినిధులను కలుసుకుంటున్నారు.

ఇండోచైనాపై పారీసులో చర్చలు

(1 వ పేజీ తరువాయి)

వ్యవస్థను నెలకొల్పే విషయమై ముఖ్యంగా చర్చించటం జరుగుతుందని డలెస్ నేడు పారిస్‌లో విమానం దిగగానే ప్రకటించిఉన్నారు. ఇటువంటి వ్యవస్థను ఏర్పరచటంవల్ల ఫ్రాన్సుకు గౌరవప్రదమయిన ఒప్పందం లభించగలదని ఆయన అన్నారు.

డెలెస్ పారిస్ బయలుదేరటానికి ముందు ఆసేకసార్లు ఐసెన్‌హోవర్‌ను వ్యక్తిగతంగా కలుసుకొనటం, టెలిఫోన్‌లో సంప్రదించటం జరిగిందని అమెరికా అధ్యక్షభవన ప్రకటన తెలియజేసింది.

జెనీవా సంప్రదింపుల్లో తుదిఘట్టంలో పాల్గొనేందుకు డలెస్ అంగీకరించటం జరుగుతుందని వాషింగ్టన్‌లో కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నారు.

సోవియట్ విమర్శ

నేడు జెనీవాలో ఈ సమయంలో పారిస్‌లో పశ్చిమరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశం జరగటాన్ని జెనీవాలో సోవియట్ ప్రతినిధివర్గం నేడు తీవ్రంగా నిరసించింది. ఈ సమావేశాన్ని ఏర్పాటుచేయటంలో డలెస్ ఉద్దేశం ఇండోచైనాలో శాంతి ఒప్పందాన్ని భంగపరచటమేనని ఒక ప్రకటనలో విమర్శించింది. బ్రిటన్, ఫ్రాన్సులమీద ఒత్తిడిచేయటమే డలెస్ ఉద్దేశమని ఆ ప్రకటనలో నిలదీంచబడ్డది.

సంప్రదింపులు ప్రధానఘట్టంలో ఉన్న ఈ సమయంలో ముగ్గురు పశ్చిమ రాజ్యాల మంత్రులు జేరిగూడుకుపోవాలనీ చేస్తున్నందుకు సోవియట్ విదేశాంగమంత్రి మాలటోవ్ చాలా కోపగించుకున్నట్లు తెలుస్తున్నది.

చౌఎన్‌లే హామీ

మెండీస్ ఫ్రాన్స్ నేడు పారిస్ వచ్చేముందు జెనీవాలో చైనాప్రధానీ, విదేశాంగ మంత్రిఅయిన చౌఎన్‌లేతోనూ, వీట్మాన్ ఉపప్రధాన విదేశాంగమంత్రి దూంగ్‌తోనూ విడివిడిగా సమాలోచనలు జరిపారు. ఈడెన్ కూడా చౌఎన్‌లేతోనూ, మాలటోవ్‌తోనూ, కృష్ణమీనన్‌తోనూ విడివిడిగా సంప్రదింపులు జరిపారు. చౌఎన్‌లే మెండీస్ ఫ్రాన్స్‌ను కలుసుకునేముందు మాలటోవ్‌తో గంటన్నర సంభాషించారు. వీట్మాన్ ఉపప్రధాని దూంగ్ కూడా అందులో పాల్గొన్నారు.

డలెస్‌తో సమాలోచనలు ఏర్పాటయినందుకు కమ్యూనిస్టులు ఆగ్రహపడినా, నేటిఉదయం జరిగిన ఈ సమావేశాలు చాలా సద్భావంతో జరిగి, కమ్యూనిస్టులు నిజంగా శాంతినే కోరుతున్నారనే భావాన్ని కలిగించినట్లు పశ్చిమ రాజ్యవర్గాలు చెల్లడించారు.

ఈడెన్‌తో సమావేశంలో చౌ. ఎన్. లే తాము ఇండోచైనా పరిష్కారంకోసం చాలా త్వరపడుతున్నట్లు తెలియజేశారట. కాంబోడియా, లావోస్‌లు స్వతంత్రంగా ఉండేందుకు కూడా ఆయన పూర్తిగా అంగీకరించారట. ప్రధానసమస్య వీట్నాం సమస్యేననీ, దానివిషయమై సమావేశం తక్షణం సత్వరచర్చలు జరపాలని సూచించారట.

వీట్నాంను విభజించరాదని ఒప్పందం

ఈ వేళ వీట్మాన్ ఉపప్రధాన విదేశాంగ మంత్రి అయిన ఫాంవాన్ దూంగ్ వీట్నాం విదేశాంగ మంత్రి త్రాన్‌వాన్‌దాంతో సమాలోచన జరిపారు. జెనీవాలో దీనికి విశేషప్రాధాన్యత ఇవ్వబడుతున్నది. ఈఉభయులూ కూడా వీట్నాంను విభజించరాదనీ, యుద్ధ విరమణ ఏర్పాట్లకోసం ఏర్పాటుచేసే హద్దులు కేవలం తాత్కాలిక ఏర్పాట్లుగానే ఉండాలనీ అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఈ ఉభయుల సమావేశం మూలంగా, మెండెస్ ఫ్రాన్స్ కుదుర్చుకునే ఒప్పందాన్ని వీట్నాం వర్గాలు ప్రతిఘటించవన్న ఆశే కనిపిస్తున్నట్లు జెనీవావర్గాలు భావిస్తున్నారు.

వీట్నాం విదేశాంగమంత్రి నేడు కృష్ణమీనన్‌నూ, ఈడెన్‌నూ కూడా కలుసుకున్నారు.

చూపుమేరలో ఒప్పందం

గడచిన 24 గంటల్లోనూ జరిగిన సంప్రదింపులు, సమావేశాలు చూస్తే, మెండీస్ ఫ్రాన్స్ తన గడువు లోపలే (జులై 20) ఒప్పందాన్ని సాధించవచ్చునన్నట్లు కనిపిస్తున్నదని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి జెనీవా నుంచి తెలియజేస్తున్నాడు. ముఖ్య సూత్రాలమీద ఒప్పందం అప్పుడే చూపుమేరలోకి వచ్చిందనీ, వివరాలకు సంబంధించిన కొన్ని విభేదాలను సర్దుబాటు చేయటమే మిగిలిందనీ తెలుస్తున్నది. 9 రాజ్యాలసమావేశం మళ్ళీ జరిగేటప్పటికి పూర్తి ఒప్పందం ఒకటి దానికి ప్రతిపాదించబడుతుందని కూడా తెలుస్తున్నది.

ఇండియా, బర్మాల ప్రభావం

చౌఎన్‌లే ఇటీవల ఇండియా, బర్మాలకు వెళ్ళి వచ్చినమీదట, తమ అభిమానులు కొన్ని అంశాల మీద మెట్టు దిగవలసి వచ్చినప్పటికీ ఇండో చైనాలో పరిష్కారం సాధించటం అవసరమన్న సమ్మతం ఆయనకు కలిగిందని తెలుస్తున్నది. ఫ్రాన్‌వాంధూగ్, మెండీస్ ఫ్రాన్స్‌ల వాస్తవిక దృక్పథం సమావేశ సాఫల్యానికి ఎంత తోడ్పడుతున్నదో, ఆసియా ప్రజాభిప్రాయం కూడ అంత తోడ్పడుతున్నట్లు యీ అంశాన్ని పట్టి చెప్పవలసి ఉంటుంది.

ఫ్రాన్స్ తన కైతాను ఇండో-చైనాతో గెలవలేదు. తమ భూసేనలను పంపటానికి బ్రిటన్ అమెరికాలు అంగీకరించటంలేదు. కాబట్టి వీలైన పరిష్కారాన్ని అమెరికా, బ్రిటన్‌లు సమర్థించటం అవసరమని ప్రధాని మెండెస్ ఫ్రాన్స్ వాదిస్తున్నారు.

యుద్ధవిరమణ తరువాత 9 నెలల్లోగా ఎన్నికలు జరగాలని ఫాంవాన్ దూంగ్ ప్రతిపాదిస్తుండగా, 18 నెలల తరవాత జరగాలని ఫ్రాన్స్ వాదిస్తున్నది.

వాయల్పాడు కేంద్రంలో సమాజవికాస కార్యక్రమం

ప్రజల సమధికోత్సాహం

కర్నూలు, జులై 14: చిత్తూరు జిల్లా వాయల్పాడు కేంద్రంలో సమాజవికాస కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఈ కేంద్ర కింద సుమారు రెండువందల గ్రామాలున్నాయి. మూడు నెలల కిందట ఈ కేంద్రంలో ఈ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం జరిగింది. అప్పటినుంచీ అభివృద్ధికార్యక్రమాలు తురుగ్గా అమలు జరుగుతున్నాయి.

ఈ కేంద్రానికి చెందిన చింతపర్తి గ్రామంలో ఇటీవల ఒకస్కౌట్ కాంపు నేర్పాటు చేశారు. పాఠశాలలోని బాలబాలికలసహాయంతో గ్రామస్థులు మురికి చేటలను శుభ్రం చెయ్యడం, కంపోస్టు ఎరువుల తయారు, గోతులు తవ్వడం, మొక్కలు నాటడం మొదలయిన పనులు చేశారు. నృత్యనాటక ప్రదర్శనలు జరిగినయ్. కాల్చు ఖర్లాంగుల డొంకలతోడు నిర్మించారు.

ఆ గ్రామంలోని పట్టాదారులు ఈ రోడ్డుకు కావలసిన స్థలాన్ని ఉచితంగా ఇవ్వడం గమనించదగ్గ విషయమంటున్నారు. నీళ్లు పల్లయి, విద్యుచ్ఛక్తి ప్రణాళికలనూ పశుచికిత్సా కేంద్రం నిర్మించే ప్రణాళికనూ తయారుచేస్తున్నారు. గారిజుపుపుక్రిములను నిర్మూలించడానికిగాను కొన్ని బావులలో ఒకరకం చేపలను ప్రవేశపెడుతున్నారు. పంటల పోటీలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇంతవరకు 16 మంది ఈ పోటీలలో పేరడానికి పేరుతీశారు.

తిరుకొచ్చిలో అరెస్టులు

నిరంకుశమనిపిస్తే మంత్రివర్గ రాజీనామా

కృపలానీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జులై 14: తిరుకొచ్చి ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన ఏ విషయంలోగానీ నిర్వ్యాజ, నిరంకుశ చర్య తీసుకొన్నట్లు కాంగ్రెసువారు భావిస్తే తిరుకొచ్చి మంత్రివర్గం అవిశ్వాస ప్రకటన అవసరం లేకుండానే రాజీనామా ఇచ్చివేస్తుందని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఇవ్వాళ ఒకప్రకటనచేశారు. శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కారానికి వీలుండే విషయంలోగానీ తిరుకొచ్చి అధికారులు నిరంకుశంగా కనిపించే చర్య తీసికొన్నట్లయితే, ఒక నిష్పాక్షిక సంఘాన్ని నియమించి దాని నిర్ణయాలకు కట్టుబడివుండవలసిందిగా తాసుపిళ్ళకు పలహ ఇవ్వటానికి తాము సిద్ధపడుతున్నారని కృపలానీ అన్నారు. తిరుకొచ్చి ప్రభుత్వం చేయించిన కొన్ని అరెస్టుల విషయమై తనకువచ్చిన జాబులను పురస్కరించుకుని కృపలానీ ఈ ప్రకటన చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో నీటితీరువా హెచ్చింపుకు నిరసనగా ప్ర. సో. పా. సాగిస్తున్న సత్యాగ్రహం సందర్భంలో జరిగిన అరెస్టులపై ఆక్షేపణలను పురస్కరించుకొని ప్రధాని నెహ్రూ తిరుకొచ్చిలో ప్ర. సో. పా. ప్రభుత్వంచేసిన అరెస్టులగురించి ప్రస్తావించారనీ, తదనంతరం తమకు ఆ రాష్ట్రంనుంచి యీ విషయమై కొన్ని జాబులు వచ్చాయనీ, తిరుకొచ్చిలో తమ పార్టీ ప్రభుత్వం కాంగ్రెస్‌వారి సహకార వర్గానంతోనే ఏర్పడిందనీ, కాంగ్రెస్‌వారు ఆ సహకారం ఉపసంహరించుకోనే ఉత్తర క్షణం తమ పార్టీ మంత్రివర్గం రాజీనామా ఇవ్వగలదనీ ఇది ప్రధాని ప్రభృతులను తృప్తిపరచగలదనుకొంటున్నామనీ కృపలానీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఫ్రెంచిండియా పోలీసు సైనికభటుల అరెస్టు

తెల్లిచ్చేరి, జులై 14: సరిహద్దు దాటి భారతప్రాంతంలో ప్రవేశించినందుకు ఫ్రెంచిండియా పోలీసు లిద్దరూ, సైనికు లిద్దరూ గతరాత్రి అరెస్టు చేయబడినట్లు తెలిసింది.

మాహే మహాజనసభ కార్యాచరణ సమితి నిన్న చేరుకలైలో సమావేశమై మాహే విముక్తికై పోరాటం తీవ్రతరం చేయటానికి తీర్మానించింది.

సింగ్మన్‌రీ వాషింగ్టన్ ప్రయాణం

సేవూల్, జులై 14: దక్షిణకొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ యీ నెలలో వాషింగ్టన్ వెళ్ళనున్నారని ప్రధాని పూన్‌యాంగ్ తై ఇవ్వాళ ప్రకటించారు. అక్కడ యీయన అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌ను కలుసుకొని మాట్లాడతారట. యీనెల 26 న రీ అక్కడికి వెళ్ళేచప్పుడు వస్తుందంటున్నారు. ఈ దేశాధ్యక్షుడు గారీ అక్కడికి వెళ్ళటం ఇదే తొలిసారి.

తాయ్‌లెండుకు ఆయుధం

వాషింగటన్, జులై 13: తాయ్‌లెండుకు తాను చేస్తున్న ఆయుధాదికమైన సైనిక సహాయాన్ని పెంచడానికి అమెరికా ఆమోదించినట్లు తాయ్‌లాండు రాయబారిపోతే సారిసేన్ నేడు ఇవ్వటం వ్యక్తంచేశారు.

అమెరికా ఈ ఒప్పందాన్ని పురస్కరించుకుని తాయ్‌లెండుకు అతి నూతనాలైన ఆయుధాలను పంపిస్తుంది. తాయ్‌లాండు సైనికోద్యోగులకు శిక్షణ ఇస్తుంది.

హానోయ్ నగరంపై పెద్ద ఎత్తున వీట్మిన్ దాడి

జెనీవాసభ పూర్తి అయేవరకు జరగక పోవచ్చునని రాజకీయవర్గాల భావన

హానోయ్, జులై 13: హానోయ్ రక్షణకు పోరాడుతున్న ఫ్రెంచి దళాలను ఇవాళ వీట్మిన్లు చుట్టుముట్టి వత్తిడి ఎక్కువ చేశారు. కాని భారీ ఎత్తున దాడి జరప లేకపోయారు.

జెనీవా సభలో ఫ్రాన్సుపై వత్తిడి ఎక్కువ చెయ్యడానికి మరో దీన్‌బీన్‌ఫూ విజయం వంటిది అవసరమని జెనీవాలో కమ్యూనిస్టు ప్రతినిధులు భావిస్తేనే తప్ప, జెనీవాసభ ముగిసి వరకూ వీట్మిన్ సైనికాధిపతి న్గూయెన్‌గియాప్ హానోయ్ పైకి భారీ ఎత్తున దండయాత్ర జరపకుండా కాలయాపన చేయవచ్చునని హానోయ్‌లోని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

ఉత్తర, వాయవ్య దిశలలోని ఫ్రెంచిదళాలపైకి నిన్న వీట్మిన్లు పలుసార్లు దాడులు జరిపారనీ, ఈ సందర్భంలో వందమంది వీట్మిన్‌లు తూటలయాయరనీ 25 మందిపట్టుబడినారనీ ఫ్రెంచి సైనికాధికారవర్గం నేడు వెల్లడించింది.

హానోయ్ దక్షిణపు బురుజు ఛేదించడానికి గత ఆదివారం ప్రయత్నించి విఫలులైన వీట్మిన్‌లు మళ్ళా, హానోయ్‌కి దక్షిణాన 25 మైళ్ళ దూరంలో చేరి తిరిగి యుద్ధానికి సన్నద్ధులౌతున్నారు. సుమారు 8 వేల మంది వున్నయీ ప్రాంతంమీదికే ఫ్రెంచి విమాన దళంలోని బాంబర్లు చాలా మట్టుకు వెళ్తున్నాయి.

ప్రపథమంగా సాక్సేనగరం పై వీట్మిన్ ముట్టడి

పారిస్, జులై 13: ఇండో-చైనా యుద్ధం ప్రారంభమైన తరువాత తొలిసారిగా దక్షిణ లావోస్‌లోని మెకాంగ్ నది ప్రాంతంలోవున్న సాక్సేనగరం పై వీట్మిన్‌లు దాడి జరిపారని నేటి రాత్రి ఇక్కడికి వచ్చిన సైనిక వార్తలవల్ల తెలుస్తుంది.

ఈసాక్సేనగరం తాయ్‌లాండ్ సరిహద్దుకి సమీపంలోవున్నది.

సుమారు 30 వేల జనాభాగల ఈ నగరంపై వీట్మిన్‌లు ఫిరంగులు పేల్చారట. నగరానికి దక్షిణాన ఉన్న ఒక ఫ్రెంచిదళాన్ని కొన్ని వీట్మిన్ దళాలు చుట్టు ముట్టాయట.

ఈ దాడివల్ల నగరంలో అల్లోలకల్లోలం సంభవించలేదు. కాని, ఫ్రెంచి దళాలపై ముట్టడిమాత్రం తీవ్రమైనదని వార్తలు వచ్చాయి. వివరాలు ఇంకా తెలియరాలేదు.

మధ్య ఆనాంలోని ఫ్రెంచి స్థావరాలపై వారంరోజులుగా జరుపుతున్న దాడులు వీట్మిన్‌లు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు.

సాక్సేపై దాడి జరపడం యీ వీట్మిన్‌ల ఆంతర్యం దక్షిణ లావోస్‌లో కొంతభాగం తమక్రింద ఉన్నదని చెప్పుకోడానికేనని ఇక్కడి సైనికవర్గాలవారు అభిప్రాయ పడుతున్నారు.

ఎర్రనది డెల్టా ప్రాంతంలో నిహంగ్యెన్‌వద్ద ఫ్రెంచి రక్షణదళాలను సుమారు 80 వేలమంది వీట్మిన్‌లు పత్తిడి అధికంచేశారని తెలుస్తుంది.

ఇదివరకు 15 వేల జనాభా కలిగి ఉండేయీచిన్న నగరాన్ని ఇప్పుడు 12 వేల మంది వీట్మిన్లు దద్దరిల్లకొడుతున్నారట.

వీట్మిన్ ఎర్రనది తీరాన సాయుధ బలాల బందోబస్తు గట్టిగా ఏర్పాటు చేశారు. హానోయ్, హైఫాంగ్ లలోని ఫ్రెంచి స్థావరాలతో యీ ప్రాంతాన్ని లిచేశోడ్డుని ఛేదించడానికి మరికొన్ని దళాలు ప్రయత్నిస్తున్నవి.

ప్రస్తుతంహాంగన్‌ని కాపాడుతున్న బాస్లు ఎక్కువగా విట్నాం సైనికులే. అయినా యీశాన్యదిశన దిట్టమైన ఫ్రెంచిబలాలు అండగా నిలిచి మళ్ళా వీట్మిన్లు దాడిచేస్తే ఎదుర్కొడానికి సిద్ధంగా ఉన్నాయి.

బంగారం దొంగ రవాణా

కలకత్తా విమానాశ్రయంలో హాంకాంగ్ పౌరుని అరెస్టు

కలకత్తా, జులై 13: తొమ్మిదిలక్షల రూపాయలు ఖరీదుచేసే బంగారాన్ని దొంగరవాణా చేశాడన్న ఆరోపణపై, హాంకాంగ్ వాస్తవ్యుడు ఎ. బి. వాట్సన్ అనే వ్యక్తిని భారతప్రభుత్వ ప్రత్యేక పోలీసులు సోమవారంనాడు కలకత్తా విమానాశ్రయంలో అరెస్టు చేశారు.

హాంకాంగ్ నుంచి కలకత్తా రేవుకు క్రిందటిరోజు వచ్చిన ఈ స్టార్ క్వీన్ అనే ఓడలో యీ బంగారాన్ని పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనపరచుకొన్నారు.

ఈ ఓడలోని ఒక ఇంజనీరు గదిలో యీ బంగారం పట్టుబడింది. ఆ ఇంజనీరు వాట్సాన్‌కు ఇస్తూ, యీ బంగారాన్ని, వాట్సన్ తన గదిలో పెట్టాడని చెప్పినట్లు తెలుస్తుంది.

అందుపై గత నెలలోజులనుంచీ, యీ వాట్సన్ ఆకారాది విశేషాలు, ఛాయాచిత్రం పట్టుకుని భారత పోలీసులు, ఇండియాలోని అన్ని రేవుల ద్వారా విమానాశ్రయాల ద్వారా జాగ్రత్తని అందరినీ దూస్తూ వాట్సన్‌కోసం వెతుకుతున్నారు.

లండన్‌నుంచి బాంకాక్‌కు 'బి. ఓ. ఎ. సి. విమానంలో భార్యాసమేతుడై ప్రయాణం చేస్తున్న వాట్సన్ కలకత్తా విమానాశ్రయంలో అతడెక్కిన విమానం దిగగానే పోలీసులు అరెస్టు చేశారు.

ఇటీవలే హాంకాంగ్‌లో పెళ్లిచేసుకొని బ్రిటన్ లోహన్‌మూన్‌కి వెళ్ళి, తిరిగి హాంకాంగ్ - వెళ్ళబోతుండగా యీ వాట్సన్ పట్టుబడ్డాడు.

విదేశీమారకపు చట్టాన్ని అనుసరించి ఇతన్ని అరెస్టుచేశారు.

రెండుతరాల అరెస్టయిన ఇంజనీరుపై కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు విచారణ జరుపుతున్నారు.

ఈనామ్ కవులుదార్లకు రక్షణ

కర్నూల్, జూలై 13: ఈనామ్ భూములలో కవులుదార్లచేత పెట్టబడ్డ భూములను ఖాళీ చేయించడం వారికి తగురీతిన కలిపించడానికి ప్రభుత్వం త్వరలో తగు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యుడు గౌతు లచ్చన్నగారు ఈరోజు ఇక్కడ అన్నారు.

శాసనసభా సమావేశం పరిసమాప్తమయినట్లు ప్రకటించబడింది కనుక ఈనామ్ భూములలోని కవులుదార్లకు ఒక ఆర్డినెన్సు అమలుజరపాలనికూడా ఆయన సూచించారు.

జాతీయ కాంగ్రెస్ ఆర్థిక విధానం

శ్రీ అగర్వాలా వివరణ

న్యూఢిల్లీ, జూలై 14: కాంగ్రెసు ఆర్థిక విధానానికి, ప్రధానంగా భూమి సంస్కరణలూ, చిన్నగ్రామీణ, కుటీర పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన విషయంలో ఒక కచ్చితమైన కార్యక్రమం 25,26 తేదీలలో అజ్మీర్ కాంగ్రెసు మహాసభలో రూపొందించబడగలదని అఖిలభారత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి ప్రొఫెసర్ ఎస్. ఎస్. అగర్వాలా అన్నారు.

భారీ పరిశ్రమలపట్ల కాంగ్రెసుకు విముఖతలేదని ఇవాళ ఉదయం పత్రికా ప్రతినిధులతో శ్రీ అగర్వాలా చెప్పారు. ఆయా తరగతుల పరిశ్రమలు ఏవి ఎంతవరకు పెంపొందాలన్నదే ఆలోచనీయాంశమన్నారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘం ఆర్థిక సమస్యలతోపాటు, నెహ్రూచే సమాలోచనలను పురస్కరించుకుని అంతర్జాతీయ పరిస్థితిని గురించి ఒక తీర్మానం చేయవచ్చునని భావించబడుతోంది.

దైనా ప్రధానితో తమ సంప్రదింపులను గురించి కార్యవర్గానికి, అఖిలభారత కాంగ్రెసుకు కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూ నివేదించవచ్చు.

వ్యవసాయశాఖ డైరెక్టరు

కర్నూలు, జూలై 14: వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ ఎమ్. కాంతిరాజుగారు ఆ ఉద్యోగంలో వుండే వయోవధి 1954 జూలై అయిదవ తేదీతో ముగిసింది. ఆయన ఉద్యోగంనుంచి విరమించుకొన్నారు. ఈయనకు బదులు మరొకరిని ఆ ఉద్యోగంలో నియమించేవిషయం పరిశీలించేవరకూ మరో ఆరునెలలపాటు శ్రీ కాంతిరాజ్ గారినే వ్యవసాయశాఖ డైరెక్టరుగా ప్రభుత్వం ఇప్పుడు తిరిగి నియమించింది.

ఉద్యోగవార్తలు

కర్నూలు, జూలై 14: సర్వాపురం రెవిన్యూడివిజనల్ ఆఫీసరు కె. సత్యనారాయణగారు గుంటూరు (తేనాలి) జెనరల్ డ్యూటీకి నియమించబడ్డారు. గంగరాజుగారు పశ్చిమ గోదావరి జిల్లాలోని తమ శాశ్వత ఉద్యోగానికి మార్చబడ్డారు.

కొచ్చిలో డిప్యూటీ మద్యనిషేధ అధికారి హుస్సేన్‌గారికి పదవీవిరమణకు ముందు జూన్ 1 వ తేదీనుంచి రెండు నెలల 10 రోజులు శెలవు మంజూరు చేయబడింది.

దక్షిణ రైల్వే

తిరుత్తనికి వెళ్లిరండి.

ఆడికృత్తిక తెప్పతిరునాళ్ల

1954 జూలై 21 నుండి 26 తేదివరకు జరుగును

ఉత్సవదినముల్లో ముఖ్యమైనవి

భరణి...శుక్రవారం 23-7-1954

కృత్తిక...శనివారం 24-7-1954

తెప్ప ఉత్సవము ... శనివారం నుండి 1954 జూలై 24 / సోమవారం వరకు నుండి 26 వరకు

తిరుత్తనిలో జరుగు ఆడికృత్తిక ఉత్సవమునకు (ముఖ్యదినములలో) ప్రజలు వెళ్లి రాగలందులకై దిగువ వివరించిన స్టేషనులనుండి తిరుత్తనికి పోనురానూ, సరసమైన III వ తరగతి తిరుగు ప్రయాణపు టికెట్లు యివ్వబడును.

I. మద్రాసు సెంట్రల్	II. వాలాజారోడ్డు	III. నూడూరు
చేనిక్ బ్రిడ్జి	రాణిపేట	కాళహస్తి
పెరంబూరు	కాట్పాడి	తిరుపతి తూర్పు
విల్లివాకం	వేలూరు టౌన్	పాకాల (రేణిగుంట మీదుగా)
కొరటూరు	బుకింగు ఆఫీసు	వెంకటగిరి
తిరువత్తియూరు	గుడియాతం	చిత్తూరు(కాట్పాడి, అరక్కోణం మీదుగా)
చాకలిపేట	మయిల్ పట్టి	
అంబత్తూరు	అంబూరు	
ఆవడి	వాణియంబాడి	
పట్టాభిరాం	జోలార్పేట	IV. పుత్తూరు
తిన్నమూరు	కొరమాండల్	రేణిగుంట
పెవ్వాపేట రోడ్డు	ఊర్గాం	V. అరణిరోడ్డు
తిరువల్లూరు	చాంపియన్	VI. తిరుపత్తూరు
	మారికుప్పం	VII. చంగల్పట్టు
	బెంగుళూరు సిటీ,	వాలాజాబాద్
	కంటోన్‌మెంటు	కంజీవరం
	బెంగుళూరు తూర్పు	తిరుమల్పూరు

తిరుగు ప్రయాణపు టికెట్లు 1954 జూలై 22 నుండి 24 తేదీ వరకు జారీచేయబడును.

టికెట్టు జారీచేసిన నాటినుండి ఆరోజుకూడా కలుపుకొని నాల్గవ రోజు అర్ధరాత్రిలోగా తిరుగు ప్రయాణము పూర్తి చేయవలెను.

తిరుగు ప్రయాణపు టికెట్లు రైలుబండ్లలో III వ తరగతి 1½ సింగిల్ ప్రయాణపు రేట్లవంతున లెఖ కట్టబడును. (ప్రయాణీకులు కోరుకొన్నట్లు మెయిల్/ఎక్స్‌ప్రెస్ లేక కలిపియున్నదీ, మెయిల్/ఎక్స్‌ప్రెస్ కలిసిన లేక సాధారణబండి వీనిలో ప్రయాణీకుడు యే బండిలో ప్రయాణముచేసిన ఆ బండిరేట్లు 1½ రేట్లు ఛార్జీచేయబడును.

12 సం॥ లోపుగానూ, 3 సం॥ ల పైబడిన పసిబిడ్డలకు అర్ధ ఛార్జీలు.

ఈ తిరుగు ప్రయాణపు టికెట్లపైతో బారిమధ్య ఆగకూడదు.

ప్రయాణీకుల ఒత్తిడి తగ్గించుటకు ప్రత్యేకమైన ఏర్పాట్లు గావింపబడినవి.

* 1954 జూలై 21 తేదీ నుండి 26 వ తేదీ వరకు మద్రాసు అరక్కోణం ఫ్యాసింజరు (మద్రాసు సెంట్రల్ నుండి రా॥ 6.42 బయలుదేరునది) తిరుత్తని వరకు పొడిగింపబడినది.

* ప్రయాణీకుల అవసరమునుబట్టి ప్రత్యేక రైళ్లుకూడా నడపబడును.

* ఇదిగాకుండా, అవసరమున్న ప్రత్యేకరైళ్లనుగూడా, మద్రాసు సెంట్రల్ నుండి తిరుత్తనికి 1954 జూలై 23 వ తేదీ శుక్రవారం రాత్రి నడుపబడును.

ఇతర వివరములకు స్టేషనులవద్ద తెలిసికొనవచ్చును.

వ్యవసాయ పట్టుభద్రుల శక్తిసామర్థ్యాలవినియోగం

బాపట్ల కళాశాల విద్యార్థి సంఘసభలో బెజవాడ రామచంద్రారెడ్డిగారి ఉద్బోధ

బాపట్ల, జూలై 13: వ్యవసాయ పట్టభద్రులు శక్తిసామర్థ్యాలను ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ పార్లమెంటు సభ్యుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారుఉద్బోధించారు. సభకు కాలేజి ప్రిన్సిపాల్ జి. వి. నారాయణగారు అధ్యక్షతవహించారు.

రామచంద్రారెడ్డిగారు తమ ప్రసంగంలో దేశంలో వ్యవసాయదారుల నెదుర్కొంటున్న సమస్యలనూ ముఖ్యంగా ఆంధ్రలో రైతులుఎదుర్కొంటున్న సమస్యలనూ వివరించారు. దేశాభ్యుదయ సాధనకు ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించడం చాలా దూరదృష్టితో చేసినపని అని అభినందించారు. వ్యవసాయానికి సంబంధించినశాసనాన్ని తొందరపడి అమలుజరపరాదంటూ ప్రధానలాభాలు ధాన్యాలను ఎక్కువగా పండించడంవల్ల, వారేరకం పొగాకు పండించడంవల్ల విదేశాలలో పొగాకు వాణిజ్యం మందగించటం చేత మూర్రైతులకేర్పడిన ఇబ్బందులను అభివర్ణించారు. జపాను వరిసాగు పెద్దపెద్ద భూస్వాములకు అంతిగా వినియోగపడదని నా అభిప్రాయం. భూమినితిరిగి పంపిణీచేసే విషయంలో షేక్ అబ్దుల్లా వాయకత్వాన కాశ్మీరు మంత్రివర్గం మొదట్లో అనేక కష్టాలు నెదుర్కొనవలసివచ్చింది. వ్యవసాయ పట్టభద్రుల శక్తిసామర్థ్యాలను దేశాభ్యున్నతికి వీలయినంతగా ఎక్కువగా వినియోగించుకోనకపోవడం దురదృష్టం. పంచవర్ష ప్రణాళిక ననుసరించి అనేక దేశాభ్యుదయ కార్యక్రమాలు అమలు జరిగినవన్. విదేశాల ఆర్థిక సహాయం అభ్యర్థించడం కంటె మన ప్రధాని తలపెట్టిన జాతీయ ప్రణాళిక యే మన దేశగౌరవానికి తగినది. కనుక ప్రజలు ఆ అప్పుకు విరివిగా విరాళా లివ్వాలని శ్రీ రామచంద్రారెడ్డిగారు విజ్ఞప్తి చేశారు.

అటు తరువాత బి. వెంకటరత్నంగారు ప్రసంగిస్తూ వ్యవసాయంలో తనకు కలిగిన అనుభవాలను వివరించారు. వ్యవసాయ పట్టభద్రులు గ్రామాల అభివృద్ధికి ఎక్కువ శ్రద్ధ వహించాలి. నా అనుభవాన్ని బట్టి వ్యవసాయ పట్టభద్రులు వ్యవసాయశాఖ ఉద్యోగాలనే గాక రెవిన్యూ సహకార శాఖలలోని ఉద్యోగాలుకూడా చక్కగా నిర్వర్తింపగలరు అని కూడా ఆయన చెప్పారు. సంఘ కార్యదర్శి కృతజ్ఞతాభివందనాలతో జాతీయగేయగానంతో సభ ముగిసింది.

కాంగ్రెసు ఆశయం నెరవేరలేదు

శ్రీ మెహతా విశదీకరణ

ఏలూరు, జూలై 13: స్వాతంత్ర్యం వచ్చింది గనుక యీ కాంగ్రెసును రద్దు చేయాలన్న వారివాదనను ఖండిస్తూ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా కాంగ్రెసు ఆశయం యింకా నెరవేరలేదనీ, కేవలం రాజకీయ స్వాతంత్ర్యమే గాక, సామాన్య మానవుని సంక్షేమం, జీవనప్రమాణాల అభివృద్ధిమూడా సాధించవలసి వున్నదనీ యిందుకే కాంగ్రెసు కృషి చేస్తున్నదనీ అన్నారు.

శ్రీ మెహతా మొన్న ఇచటకు వచ్చినారు. సాయంత్రం జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో కాంగ్రెసు సేవకుల సమావేశంలో ప్రసంగిస్తూకాంగ్రెసుసేవకుల కర్తవ్యం వివరించారు. శ్రీ కట్లూరి చంద్రమౌళి అధ్యక్షతవహించారు.

శ్రీ మెహతా మాట్లాడుతూ రాజకీయ, సాంఘిక, ఆర్థిక రంగాల్లో కాంగ్రెసు ప్రభుత్వాలు సాధించిన విజయాలు పేర్కొన్నారు. ఆహారంలో దేశం స్వయంపోషక మైనందున నియంత్రణలు రద్దయిన వన్నారు. ప్రజాసేవకై యువకులు ముందుకు రావాలని వుద్బోధించారు. సమాజవికాస, జాతీయవికాస విస్తరణ కార్యక్రమాల ద్వారా యిట్టి ప్రజాసేవకు పూనుకోవచ్చునన్నారు. కాంగ్రెసు కార్యక్రమం వైపు యువకుల నాకర్షించవలసిన బాధ్యత కాంగ్రెసువాదులకు కలదన్నారు.

తమ మంత్రులను తామే విమర్శించుట కాంగ్రెసువాదులకు తగదని అంటూ, ప్రజాస్వామ్యపద్ధతి పై తాము ప్రభుత్వం యేర్పరచామన్న విషయం గ్రహించాలనీ, అట్టి ప్రభుత్వాలు పార్టీ పద్ధతిపై నడుస్తాయనీ కనుక మంత్రివర్గానికి పార్టీ పూర్తిసహకారం యివ్వాలనీ అన్నారు. (పి. టి. ఐ.)

మద్యనిషేధ సమస్య: ప్రభుత్వ వైఖరి

కార్యాచరణ సంఘాధ్యక్షుని విమర్శ

విజయవాడ, జూలై 11: ఆంధ్ర ప్రభుత్వ 'నీరా' విధానాన్ని విమర్శించుతూ ఆంధ్రరాష్ట్ర గీతపనివారల కార్యాచరణ సంఘం అధ్యక్షుడు అంకం వెంకటపతిగారొక ప్రకటన చేశారు. గీతపనివారు సాగిస్తున్న మద్యనిషేధ చట్టం ఉల్లంఘ నోద్యమాన్ని బలహీన పరచడమే ఈ'నీరా' విధానం ఉద్దేశమనీ, రామమూర్తి కమిటీ సిఫార్సులనూ, శాసనసభ ఆ సిఫార్సులపై చేసిన తీర్మానాన్ని బుట్టదాఖలు చెయ్యడానికే ప్రభుత్వం యీ విధానం అవలంబించ నున్నదనీ ఆప్రకటనలో ఉన్నది. "నమూనా నీరా" భవనాలు మొదలయినవి నెలకొల్పడానికి నిపుణులు, యంత్రాలూ లభ్యం కావని అవిభక్త మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం లోగడ ప్రకటించి వుండగా ఇప్పుడీ విధానాన్ని అమలు జరపడం సాధ్యమని ఆంధ్ర ప్రభుత్వం భావించడం ఒక రాజకీయ ఎత్తుమాత్రమే అవుతుంది. ఈపద్ధతికి స్వస్తిచెప్పి శాసనసభ ఆమోదించిన రామమూర్తి కమిటీ సిఫార్సులను అమలు జరపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇందుకు విభిన్నంగా ఏనూతన చేసినప్పటికీ నిరర్థకమని గీతపనివారికి తెలుసు. తుదివరకూ ఉద్యమం సాగించడం అవసరమని గీతపనివారు గ్రహించారు" అని కూడా ఆప్రకటన వివరిస్తుంది.

సమాజవికాసప్రాంతాలలో చిత్రాల ప్రదర్శన

కర్నూలు, జూలై 14: సమాజవికాస కార్యక్రమాల సిద్ధాంతాలను గురించి ప్రజలకు బాగా తెలియజెప్పడానికిగాను రాష్ట్రంలో సమాజవికాస కార్యక్రమాలు అమలు జరుగుతున్న రెండు ప్రాంతాలలోనూ ఒక్కొక్కదానిలో పదహారు చిత్రాలను (స్లైడులను) ప్రదర్శిస్తారు. ఆంధ్ర ప్రభుత్వ అభివృద్ధి శాఖవారు యీ యేర్పాట్లు చేశారు. యీ విధంగా ప్రజలకు చూపించే చిత్రాలలో యీక్రిందివి ఉన్నవి: "బిజీహాండ్స్" "పీపుల్సు పార్టిసిపేషన్" "షోల్డర్ టు షోల్డర్" "వార్ ఆఫ్ ఫేస్" "ప్రాజెక్టు ఆఫర్ పైంటీ" "కమ్యూనిటీ సింగింగ్" "బయసింగ్ అప్ యెన్".

భారత ప్రభుత్వ సమాజవికాస కార్యక్రమ నిర్వహణ శాఖకు చెందిన ఫిలిప్స్ [illegible] తమ కర్నూలు [illegible] తెలియజేశారు.

చిత్తూరుపురపాలకసంఘం ఆడిట్ నివేదిక

పరిశీలనకు ఉపసంఘం

చిత్తూరు, జూలై 13: చిత్తూరు పురపాలక సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఆర్. రత్నాబాయమ్మగారి అధ్యక్షతన నిన్న సాయంకాలం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేకసమావేశంలో 1952-53 వ సంవత్సరం పురపాలక సంఘం లెక్కలను తనిఖీ చేసి, ఆడిటర్లు తమ నివేదికలో చేసిన ఆరోపణలనూ వీటికి కమిషనరు తెలిపిన సమాధానాలనూ పరిశీలించడానికి గాను వైస్‌చైర్మన్ శ్రీ లోకనాథాచారి, ఎమ్. సింగరాచార్యులు, జి. కె. స్వామి, మిట్టా కృష్ణయ్యశెట్టి, బి. సుబ్రహ్మణ్యంశెట్టిగారలతో ఒక ఉపసంఘాన్ని నియమించారు. (స్వ. వి)

కౌన్సిలరును వైద్యపరీక్ష

జడ్జీ ఉత్తర్వు

విజయవాడ, జూలై 12: విజయవాడ పురపాలకసంఘంలోని సభ్యులలో ఒకరు కుష్ఠువ్యాధిగ్రస్తులు కనుక పురపాలకసంఘ సభ్యులుగా వుండరాదని నిర్ణయించవలసిందిగా కృష్ణాజిల్లా జడ్జిని కోరుతూ విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు డాక్టరు లెన్నేటి చలపతిరావుగారు దాఖలుచేసుకున్న పిటిషనుపై వారిని వైద్యపరీక్ష నిమిత్తం కృష్ణాజిల్లా మెడికలు ఆఫీసరుగారివద్దకు పంపవలయునని జడ్జిగారు ఉత్తర్వులు జారీచేశారు. స్వ. వి.

విజయవాడ, జూలై 12: మృదంగ విద్వాన్ మహాదేవురాధాకృష్ణరావుగారిని సన్మానించుటకువిజయవాడలో శ్రీ మాదేటి రామమోహనరావుగారు అధ్యక్షులుగ, శ్రీ నర్రా గోపాలకృష్ణయ్యగారు కార్యదర్శిగ, సంగీత విద్వాంసులసేవకులు సభ్యులుగా ఒక సన్మానసంఘం ఏర్పడింది. ఈసన్మానము ఆగస్టు 10 వ తేదీన ఈశ్వరమహాలులో జరుగుతుంది. స్వ. వి.

మద్రాసు కలెక్టరు

మద్రాసు, జూలై 13: మద్రాసు కలెక్టరుగా నియమింపబడిన టి. ఎం. లోబోప్రభు ఐ. సి. ఎస్ గారు రెండు మాసాలు సెలవు పొడిగించినందున నుదురాను కలెక్టరుగా వారి నియామకం రద్దయినది. వారి బదులుగా మద్రాసు కలెక్టరు పర్సనల్ అసిస్టెంటుగా వున్న ఎం. భవానీ శంకరరావుగారు మద్రాసు కలెక్టరుగా [illegible] నియమింపబడ్డారు.

గీతపనివారల సత్యాగ్రహం

17 న ప్రారంభం

కర్నూలు, జూలై 14: గీతపనివారల ప్రతినిధుల సమావేశంలో నిన్నరాత్రి ఇక్కడ కర్నూలుజిల్లాలో గీతపనివారల సత్యాగ్రహాన్ని నిర్వహించటానికి ఒక యేడుమంది సభ్యులతో ఒక కార్యాచరణ సంఘం నియమించబడింది.

అవసరమైతే ఎక్కువ సభ్యులను కో-ఆప్టు చేసుకోటానికి సంఘానికి అధికారం ఇవ్వబడింది. కర్నూలు పట్టణంవద్ద ఒక ప్రదేశంలో పెట్లు గీయటంద్వారా 17 వ తేదీన మొదటి జట్టు సత్యాగ్రహం ప్రారంభించటానికి సమావేశం నిర్ణయించింది.

ఆంధ్ర సత్యాగ్రహోద్యమ కార్యాచరణసంఘ అధ్యక్షుడు గౌతులచ్చన్నగారు ఇంతలో సత్యాగ్రహం రద్దుచేసే సూచనకాళం కనిపించదన్నారు. గీత పనివారల సంఘం తన కోరిక లేమిటో స్పష్టపరిచిందనీ, సంఘాన్ని సంతృప్తిపరిచే విధానాన్ని ప్రభుత్వమే రూపొందించవలసి ఉన్నదనీ అన్నారు.

కర్నూలుజిల్లాసత్యాగ్రహకార్యాచరణసంఘంలో శ్రీయుతులు ఆర్. అయ్యన్నగౌడ్ (అధ్యక్షుడు) బీసన్న గౌడ్ (కార్యదర్శి) ఎల్. లక్ష్మణగౌడ్, కె. రామకృష్ణగౌడ్, ఇ. నర్సయ్య, ఎం. వెంకటయ్య, వి. ఎన్. సుంకన్నగౌడ్ గారలు నియమించబడ్డారు.

శ్రీ లచ్చన్నగారు ఇక్కడనుంచి బయలుదేరి చిత్తూరు వెళ్లారు.

గుంటూరు తాలూకా నందికొండ ప్రాజెక్టు కమిటీ

గుంటూరు, జూలై 11: నందికొండ ప్రాజెక్టు నిర్మాణంవిషయంలో గడువు లేకుండ కాలవిలంబన జరుగుచున్నకారణంవల్ల ప్రజాందోళన చేయవలసిన అవసరం ఎంతైనా కలదని భావించి నందికొండ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు శ్రీ కోనూరి కన్నయ్యగారు నందికొండ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాలలో తాలూకాల వారీగా కమిటీల నేర్పాటు జేసి రాష్ట్ర ప్రభుత్వమునకు, కేంద్ర ప్రభుత్వమునకు రాయబారములు పంపుట అవసరమని నిశ్చయించారు. తదనుగుణముగా, ఈ రోజు గుంటూరు తాలూకా నందికొండ ప్రాజెక్టు కమిటీని యీ దిగువ సభ్యులతో ఏర్పాటు చేయడమైనది.

గింజపల్లి పెదబాపయ్య, మేదూరి నాగేశ్వరరావు, మర్రి ఎల్లయ్య కొండమదుగుల వెంకట్రామిరెడ్డి బత్తెన శోభయ్య తన్నీరు రామమూర్తి చల్లా వెంకటప్పారెడ్డి, వాసిరెడ్డి నారాయణరావు, నూతిక్కి దశరథ రామయ్య, దండమూడిగోపయ్య రావెల సుబ్బారావు దామి శేని సంగయ్య, నల్లపనేని కోటేశ్వరరావు కొండా పెదసాంబిరెడ్డి ఎడ్లపల్లి నాగయ్యగార్లు. యీ తాలూకా నుండి నందికొండ జనరల్ కమిటీకి సభ్యులుగానున్నవారు. యీ తాలూకా కమిటీకి ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా నుండెదరు.

ఆంధ్రగానకళా పరిషత్తు

గుంటూరు, జూలై 12: ఆంధ్ర సంగీత కళావేత్తల సమావేశం యీనెల 6 వ తేదీన యిక్కడ శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ ఎం. వి. యస్. సూర్యనారాయణమూర్తికవిగారు ప్రశంసా పద్యములు చదివారు. ఆంధ్ర గానకళా పరిషత్తూ కార్యదర్శి శ్రీకొండ్రేగుల జగన్నాథ రాజగోపాలరావుగారు, పరిషత్తు నిర్వహించిన కార్యములు వివరించి, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు యీ పరిషత్తుకు సహాయపడాలని విన్నవించారు. శ్రీవింజమూరి వరదరాజయ్యంగారు కళాకారులు, ప్రజలు, ప్రభుత్వం యీ సంస్థకు సహాయపడాలని విన్నవించారు.

శ్రీ విశ్వనాథంగారు ప్రసంగిస్తు యిలాంటిసంస్థ లుండుట చాలా ముఖ్యమని, ప్రభుత్వం యిలాంటి సంస్థల సలహా తీసుకోవాలని అన్నారు. శ్రీమత్తంగి శేషగిరిరావుగారి ధన్యవాదములతో సభ ముగిసినది.

లిఫ్‌కో రజతోత్సవము

పుస్తకబహుమతి స్కీము

విద్యార్థులకుపయుక్తమగుపాఠ్యపుస్తక ప్రకాశకులుగ పేరొందిన లిటిల్ ఫ్లవర్ కంపెనీ (లిఫ్‌కో) వారు తమ సంస్థ రజతోత్సవ సందర్భమున ఒక పుస్తక బహుమతి ప్రణాళికను ప్రకటించియున్నారు. ఇది ఆంధ్ర మద్రాసు రాష్ట్రములందలి హైస్కూళ్ళలోని అయిదవఫారం విద్యార్థుల కందరకూ వర్తిస్తుంది. ఈ ప్రణాళికక్రింద అయిదవఫారం విద్యార్థులలో అర్ధ సం. పరీక్షలో ఉన్నతశ్రేణిని ప్యాసయిన వారికి ఆ తరగతియొక్క మొత్తం సంఖ్యలో కనీసం 7½% మందికి ఈ పుస్తకములు బహూకరింపబడును. యస్. యస్. యల్. సి. కి చేరుకొనన్ను అయిదవఫారం విద్యార్థులకు ప్రోత్సాహపూర్వకముగను, ఇరువది అయిదు సంవత్సరములుగ తమ్ము ఆదరించుచుండిన లక్షలాది విద్యార్థులపట్ల కృతజ్ఞత సూచకముగను తలపెట్టబడిన యీ ప్రణాళికయొక్క వివరములను ప్రతి హైస్కూలు పెద్దలకును పంపబడినదనియు వారిద్వారాను యీ ప్రణాళిక విజయవంతమగునట్లు కోరుచున్నదనియును అరోపుచున్నామని లిటిల్ ఫ్లవర్ కంపెనీవారు ప్రకటించారు.

ఒంగోలు మున్సిపల్ హైస్కూలు

ప్రధానోపాధ్యాయునికి సమ్మానం

ఒంగోలు, జూలై 13: ఒంగోలు పి. వి. ఆర్. మున్సిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసింగోలు జనార్దనరావుగారి పదవీ విరమణ సందర్భంలో, సదరు స్కూలు పాత విద్యార్థి సంఘమువారు, పురజనులు నిన్న సాయంత్రం ఏర్పాటుచేసిన "వీడ్కోలు సభకు" శ్రీ డి. రాఘవరావుగారు (మున్సిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతవహించారు.

శ్రీ పోలవరపు సుబ్బారావుగారి ప్రార్థనానంతరం, అధ్యక్షులు, జనార్దనరావుగారి పరిపాలన దక్షత, పట్టుదల, నేర్పునగూర్చి వుపన్యసించారు. శ్రీ వానిలాల రామమూర్తిగారు పద్యరత్నములు సమర్పించారు.

శ్రీ వరదా నారాయణరావుగారు (కార్యదర్శి) తమ నివేదికను సమర్పించారు.

శ్రీ ఉప్పలపాటి సుబ్రహ్మణ్యంగారు, శ్రీ జనార్దనరావుగారికి రూ. 658/- లు సంఘము తరఫున, పురజనుల తరఫున, సమర్పించారు. శ్రీయుతులు ఆర్. యస్. రామచంద్రరావు, రాయసం సుబ్బారావు, కరవది పట్టాభిరామయ్య, చిల్లర భవానిశంకరరావు, మైనంపాటి వెంకటేశ్వరరావుగార్లు, శ్రీ జనార్దనరావుగారి గుణగణములను, సేవను శ్లాఘించుచు వుపన్యసించారు.

శ్రీ వరదా నారాయణరావుగారు, శ్రీ సుర్రం రాధాకృష్ణమూర్తిగారు రజతపాత్రలను శ్రీ రావుగారికి సమర్పించారు. శ్రీ ఐ. వి. సుబ్బారావుగారు జనార్దనరావుగారి చిత్రపటమును సమర్పించారు. శ్రీ జనార్దనరావుగారు రుచితరీతిని సమాధాన మొసంగారు. శ్రీ ఉప్పలపాటి సుబ్రహ్మణ్యంగారి వందనములతో సభముగిసింది.

ఆంధ్రకృషికోలోక్ పార్టీ సమావేశం

విజయవాడ, జూలై 13: దేశంలోని రాజకీయపరిస్థితులను చర్చించి, తమ పార్టీ భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోటానికి ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీ ప్రముఖుల కార్యకర్తల సమావేశం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో 22 వ తేదీన 10 గంటలకు జరుగగలదని కందుల ఓబులరెడ్డి, గౌతు లచ్చన్నగారలు ప్రకటిస్తున్నారు.

ఈ సందర్భంలో అందరు పార్టీ సభ్యులు, జిల్లా సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు హాజరు కావాలని అభ్యర్థించారు.

తిరుత్తనిలో తమిళ భాషావాదుల సభ

తిరుత్తని, జూలై 12: తిరుత్తని తమిళ భాషావాదుల సభ పంచాయితీబోర్డు భవన ప్రాంగణంలో శాసనసభ్యుడు శ్రీ కె. వినాయకం అధ్యక్షతన నిన్న సాయంత్రం జరిగింది. ప్రధానమంత్రి నెహ్రూ ఆంధ్ర-తమిళ సరిహద్దు వివాదాలను గురించి తమిళవాడు ఉత్తర సరిహద్దు రక్షణసంఘ కార్యదర్శి పేర వ్రాసిన లేఖాంశాలను తెలియచెప్పారు.

త్వరలో సరిహద్దుసంఘం వస్తుందనీ రెండు లేక మూడు మాసాలలోగా సంఘం రాకపోతే తమిళోద్యమాన్ని తీవ్రతరంగా సాగిస్తామని శ్రీ వినాయకం అన్నట్లు చెప్పబడుతోంది.

ఎన్. సుబ్రహ్మణ్యం, ఇ. ఎస్. త్యాగరాజ్ మొదలియార్, టి. శివణయ్యర్ గార్లు మాట్లాడారు. స్వ. వి.

ఆంధ్ర చేనేత పరీక్షాఫలితాలు

మద్రాసు, జూలై 13: ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ చేనేత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల రిజిస్టర్ నెంబర్లు:

లోయర్ గ్రేడ్: మొదటి తరగతి

రాజమండ్రి: 22 27 మాత్రమే.

గుంటూరు: 41 46 53 77 104 113 117 132.

రెండవ తరగతి

రాజమండ్రి: 1 5 15 20 23 30 31 38 38-ఏ 39.

గుంటూరు: 42 47 50 51 54 55 56 60 63 65 66 67 68 70 71 75 79 80 83 84 85 88 91 92 96 99 100 105 106 108 111 115 118 119 121 125 126 129 130-ఏ 135 138 139 140 144 152 158.

హయ్యర్ గ్రేడ్ రెండవ తరగతి

మద్రాసు: 160 161 164-ఏ మాత్రమే.

కర్నాటక జిల్లాలలో కమిషన్ సభ్యుల పర్యటన

హైదరాబాదు, జూలై 13: రాష్ట్ర పునర్నిర్మాణ సంఘ సభ్యులు సర్దార్ కె. యం. పణిక్కర్, హెచ్. యన్. కుంజ్రూగార్లు కర్నాటక జిల్లాల పర్యటనార్థై ఇ జూలై హైదరాబాదు నుంచి బయలుదేరారు. వీరు గుల్బర్గాలు చూచుకొని వారు మళ్లీ 15 వ తేదీనాటికి హైదరాబాదుకు తిరిగి వస్తారు. అన్ని తేదీలు ఫజలాలీగారు హైదరాబాదులోనే ఉండిపోయారు. (స్వ. వి.)

రాష్ట్రవార్తలు

బందరు

పురమందిరంలో శ్రీ నందివాడ కృష్ణమూర్తిగారి అధ్యక్షతన జులై 9వ బహిరంగసభ జరిగింది. శ్రీ సీతారాం గోయెల్ వుపన్యసిస్తూ ఆసియాను కబళించడానికి రష్యా, అమెరికాలు పేచీ వున్నవనీ, వారి ఏజెంట్లను ఆసియా ప్రజానీకం జాగ్రత్తగా కనిపెట్టాలనీ, కమ్యూనిస్టుల బూటకప్రచారం నమ్మవద్దనీ వుద్బోధించారు.

సంగంజాగర్లమూడి

ధర్మాదాయ కమిషనరు శ్రీ ఆర్. వెంకటరె

మద్య నిషేధంపై అసెంబ్లీ తీర్మానం

అమలుపరచి తీరాలని లచ్చన్నగారి హెచ్చరిక

ఉరవకొండ, జూలై 12: మద్యపాన నిషేధ సమస్యపై మరొకమారు శాసన సభ స్పష్టమైన అభిప్రాయాన్ని వెల్లడించాలని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేయడం శాసనసభను అవమానించడమే గాక ప్రజాస్వామిక సంస్థలను నిర్లక్ష్యం చేయడం కొరకే" అని శ్రీ గొతు లచ్చన్నగారు ఉరవకొండలో మొన్న సాయంత్రం జరిగిన సభలో హెచ్చరించారు.

బహిరంగ సభకు ప్రజా సోషలిస్టు పార్టీ కార్యకర్తలు, ఉరవకొండ పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ బి. తిప్పగారు అధ్యక్షత వహించారు.

శ్రీ లచ్చన్నగారు మద్యపాన నిషేధ సమస్యపై ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తూ రామమూర్తి కమిటీ వేయడానికి కారణమయిన శ్రీ పంజేపరెడ్డిగారే ఆ కమిటీ నివేదికనంతరోసి రాజడం ఆశ్చర్యకరమన్నారు. "మద్య నిషేధం రద్దు చేయాలు అని యింతకుముందు పడుతున్న కాంగ్రెసు వాదులే అవి చక్రమంగా అమలు జరుగుతున్నదని చెప్పలేక పోతున్నారు. దాని లేనిపోని గొరవాలకని పట్టుదల వహిస్తున్నారు. ప్రజా స్వామిక సంస్థలను గూడ కాలదన్ని, శాసన సభా తీర్మానాన్ని అమలు పరచకుండా ఆలస్యం చేస్తున్నారు.

"నిషేధ విధానాన్ని గూర్చి ప్రభుత్వం గావించిన్న ప్రకటనలన్నీ పట్టి చూడుడు. గీత పనివారు గావిస్తున్న కార్యక్రమాన్ని విరుత్సాహ పరచడానికి, వారి దృష్టిని పెడత్రోవలో నడిపించడానికి ఈ ప్రచారం చేయబడుతున్నది. ఈ ఎత్తులకు గీతపనివారు లొంగిపోతే ప్రభుత్వం ఎంతో త్వరగా అమలుపరిచేటి అంతే మంచిది."

ఇది ఒక కులానికి సంబంధించిన ఆందోళన అని కాంగ్రెసు వారు చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, ఇది ప్రజా వృత్తి పునరుద్ధరణకు సంబంధించినదనీ, ప్రజలందరికీ సంబంధించిన సమస్య. ప్రొహిబిషన్ వల్ల ప్రజలందరూ అవినీతి పరులుగా చేయబడుతున్నారు. శాసనమంటే మర్యాద లేకుండా చేయబడుతున్నది. లంచగొండితనం విపరీతంగా పెరిగి పోతున్నది. అంతేగాక ప్రజలపై క్రొత్త క్రొత్త పన్నులు విధింపబడుతున్నవి. కాబట్టి మద్యపాన నిషేధం తప్పని సరిగా రద్దు చేయబడాలని చెప్పారు.

[illegible] జరుగకముందు శ్రీ [illegible] కృష్ణగారు శ్రీ గొతు లచ్చన్నగారికి విందు చేశారు. వారి యింటిలో [illegible] మద్యపాన నిషేధం తప్పని సరిగా రద్దు చేయబడాలని చెప్పారు.

[illegible] జరుగకముందు శ్రీ [illegible] కృష్ణగారు శ్రీ గొతు లచ్చన్నగారికి విందు చేశారు. వారి యింటిలో [illegible] మద్యపాన నిషేధం తప్పనిసరిగా రద్దు చేయబడాలని చెప్పారు.

[illegible] పంపిణీ [illegible] కృష్ణగారు, శ్రీ గొతు లచ్చన్నగారు, శ్రీ యుతులు ఇ. అంజనప్ప, ఇ. ఆంజనేయులు, పి. పెద్దముల్లప్ప, పల్లిపురం గోవిందప్పగార్లు సభ్యులుగా ఒక కార్యవర్గం సంఘం ఏర్పడింది.

శ్రీ యుతులు సుబ్బారావు అంజనప్ప, పల్లప్ప, రంగప్ప, ఎర్రస్వామి, గోవిందప్ప, ఎర్రప్ప కురువులు ఎర్రస్వామి, అంజినప్ప, భీరుప్పగార్లను మొదటి సబ్బు సత్యాగ్రహులుగా నిర్ణయించారు.

శదోనిసభలో లచ్చన్నగారి ప్రసంగం

ఆదోని, జూలై 12: ఆంధ్ర శాసన సభ కృషికార్ పార్టీ నాయకులు శ్రీ గొతు లచ్చన్నగారు నిన్న మధ్యాహ్నము యిక్కడ మున్సిపల్ మైదానంలో శ్రీ యాడిగ నేసయ్య గారి అధ్యక్షతన జరిగిన సభలో ఉపన్యసిస్తూ ప్రభుత్వం ప్రతిపక్షకోసం ప్రాకులాడక రామమూర్తి కమిటీ పిఫార్సులను అమలు జరపాలి" అని అన్నారు. మద్యనిషేధంపై అసెంబ్లీ తీర్మానం అమలు జరపకపోతే, ప్రభుత్వం రాజీనామా చేయాల్సిందే కాదా? అసెంబ్లీకి బల్వంతరాయ్ మెహతా మళ్ళీ అసెంబ్లీని అడుగవలసినపనిడం చాలా శోచనీయమని లచ్చన్నగారు విమర్శించారు.

మైసూరుప్రభుత్వం బళ్ళారిలోని ఆంధ్రులపైన 144 సెక్షన్ అమలు జరుపుతుంటే ఆంధ్రప్రభుత్వం మౌనం వహించడం విచారకరమని లచ్చన్నగారన్నారు.

ఆదోనితాలూకాలో నీతపనివారల ఉద్యమాన్ని ప్రజలందరూ బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఈడిగ సంఘం తరఫున లచ్చన్నగారికి 116/- లు సమర్పించారు.

అఖిలభారత ఒడ్డె మహాసభ

హైదరాబాదు, జూలై 13: యీనెల 23 వ తేదీ మొదలు 26 వ తేదీదాకా హైదరాబాదు సంస్థాన పర్యటన చేయనున్న భారత డెప్యూటీ హోంమంత్రి బి. యన్. దత్తారుగారు 26 వ తేదీనాడు మహాబాదులో అఖిల భారత ఒడ్డె మహాసభ ప్రారంభోత్సవం జరుపబోతున్నారు. భారత ప్రభుత్వపు పెద్దాయన జాతులూ లేగల మనుగడ యల. యం. శ్రీ కొంత [illegible] ఆ మహాసభకు అధ్యక్షత వహిస్తారు. స్వామి రామానంద తీర్థగారు కార్యక్రమం గావిస్తారు. (స్వ. వి.)

కృష్ణాజిల్లా రైతులకు ఎరువుల అప్పు

20 లక్షల రూ.లు కేటాయింపు

విజయవాడ, జూలై 13: 1954-55 సంవత్సరానికి ఎరువులరూపంలో రైతులకు ఋణాలు యివ్వటానికి కృష్ణాజిల్లాకు రు. 20 లక్షల సొమ్ము కేటాయింపబడింది. ఈ ఋణాలు రైతులకు సకాలంలో అందజేయటానికి గాను ప్రత్యేక సిబ్బంది—ఒక జిల్లా వ్యవసాయాభివృద్ధి కారి, 9 మంది డిమాన్‌స్ట్రేటర్లు—నియమింపబడ్డారు.

కృష్ణాజిల్లాలోని వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్ల సమావేశం ఈనెల 10 వ తేదీన జిల్లా వ్యవసాయశాఖాధికారి జనాబ్ జైనుల్లాబ్దీన్ గారి అధ్యక్షతనజరిగింది. ఈ ఋణాలు త్వరితగతిగా రైతులకు అందజేయుటకు తీసుకొనవలసిన చర్యలనుగూర్చి చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాభివృద్ధి కారి (ఋణాలు) శ్రీ సి. పి. శాస్త్రి గారుగూడ పాల్గొన్నారు.

యకరానికి రు 35/- విలువగల అమ్మోనియం సల్ఫేటు, సూపరు ఫాస్ఫేటు ఎరువులరూపంలో యిస్తారు. ఈ సొమ్మాన్ని 1955 మార్చిలోగా రైతులు చెల్లించాలి. (స్వ. వి.)

కడప జిల్లాలో ఋణాల వసూళ్లు

వాయిదా వేయాలని శ్రీదిబ్బారెడ్డిగారి విజ్ఞప్తి

కడప, జూలై 18: గత 8 సం॥ల క్షామంవలన బాధపడిన ప్రజల కిచ్చిన ఋణాలవగైరా వసూళ్లు జూన్ ఆఖరు నుంచి పట్టీలతోసహా సాగించడం ప్రజానీకాన్ని కలవర పెట్టుచున్నదనీ, దుష్ప్రచారం సాగించే రాజకీయ పార్టీలకు తావివ్వక వెంటనే యీ వసూళ్లు వాయిదా వేయాలని ప్రభుత్వానికి శ్రీయం. దిబ్బారెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యవసాయ ఋణాలు

పరిమితి హెచ్చించాలని అభ్యర్థన

సంగ్యాల, జూలై 10: గత సంవత్సరం అకాల, అతివృష్టివల్ల జిల్లాలో ఆహారపంటలు, వాణిజ్యపంటలు కూడ నష్టపోతూ వచ్చినవనీ, కనుక ప్రభుత్వం పాణ ఋణాలపై మారిటోరియం ప్రకటించి విరివిగా క్రొత్త అప్పులు మంజూరుచేయాలనీ, జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి మంజూరైన ఋణాల పరిమితి రూ. 8 లక్షల నుంచి 15 లక్షలవరకు పెంచాలనీ, వేరుశెనగ, ప్రత్తి, పొగాకు లకు సరియగు ధరలు నిర్ణయించి, ఎగుమతి అవకాశాలు కల్పించాలనీ, శ్రీ సుబ్రహ్మణ్యం వెంకటరెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

ఉన్నత విద్య

ప్రభుత్వ అశ్రద్ధగురించి విమర్శ

అనకాపల్లి, జూలై 12: విశాఖ జిల్లా బోరుఆధీనంలోని ఉన్నతపాఠశాలల్లో ఈ యేడు అయిదవఫారం ప్రారంభించకూడదని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువులను విమర్శించుతూ విశాఖజిల్లా సెకండరీస్కూలు కమిటీల అధ్యక్షుడు పి. వెంకటరమణగారొక ప్రకటన చేశారు. 1951-52 లో గ్రామాలలోని విద్యార్థుల సౌకర్యార్థం కూడలి గ్రామాలలో జిల్లాబోర్డువారు ఉన్నతపాఠశాలలను నెలకొల్పిన సందర్భంలో గ్రామస్థులు ధనము, స్థలము, భవనాలు విరాళాలిచ్చి సహకరించారనీ, జిల్లాబోర్డు ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగాలేదనే కారణంవల్ల ఈ పాఠశాలల్లో అయిదవఫారం ప్రారంభించరాదని ఉత్తరువులివ్వడం సమంజసంకాదనీ ఆ ప్రకటన వివరించుతున్నది. ఉన్నతవిద్యపట్ల తనవైఖరిని వెంటనే మార్చుకొని విశాఖజిల్లాలోని పాఠశాలల్లో అయిదు, ఆరుఫారములు ప్రారంభించడానికి ప్రభుత్వం వెంటనే అనుమతించాలని ఆ ప్రకటనలో వెంకటరమణగారు అభ్యర్థించారు.

విజయవాడతాలూకా ఆయుర్వేద వైద్యుల సభ

విజయవాడ, జూలై 12. ఈపట్టణంలోని దేశీయ వైద్యగ్రంథాలయ భవనములో విజయవాడతాలూకా ఆయుర్వేదవైద్యుల సభ నిన్న సాయంకాలం జరిగింది. గుంటూరు రాజుగారు సభకు అధ్యక్షత వహించారు. కోట వెంకటాచలం పంతులుగారు సభను ప్రారంభిస్తూ ఆయుర్వేద వైద్యాభివృద్ధికి శ్రీ లక్ష్మీపతి కమిటీవారు ప్రభుత్వానికి తగు సలహా లివ్వాలన్నారు. శ్రీయుతులు ఎం. పూర్ణచంద్రరావు, ఏ. నాగభూషణం. వి.సుబ్బారావ్, టి. కామేశ్వరరావు, కోడే అప్పారావ్ ప్రభృతులు ప్రసంగించిన తరువాత కవిరాజ్ మోహన్‌గారు సభ్యుల సందేహాలకు సమాధానం చెప్పారు. ఈ సంఘం వారు ఇచ్చే విజ్ఞప్తిని శ్రీ లక్ష్మీపతి కమిటీవారికి సమర్పిస్తామన్నారు. దాశ్యం వెంకటరామానుజ సూరిగారి కృతజ్ఞతాభివందనములతో సభముగిసినది.

విశాఖపట్టణం లేఖ:

మురికిలో మునిగి మురికిలో తేలుతున్న మన విశాఖపట్టణం

ఆరోగ్యశాఖ అశ్రద్ధ—మున్సిపాలిటీ అశక్తత ప్రభుత్వం కల్పించుకోనిదే మోక్షంలేదు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

పంచవర్ష ప్రణాళికలో పట్టణాలలో మంచినీటి సరఫరా వసతులు కల్పించటమునకూ మురుగు కాలువల సదుపాయము కల్పించటమునకూ కేటాయించిన మొత్తములోనుంచి ఆంధ్ర ప్రభుత్వము అర్థించిన ప్రకారము ప్లానింగ్ కమీషను గ్రాంటు ఇస్తే తప్ప— విశాఖపట్టణము పురోభివృద్ధికి ఆశలేదు.

అన్ని పట్టణములకూ వున్నట్టే ఈ పట్టణమునకూ పురపాలక సంఘము వుంది. పట్టణ శివారులు పరిశీలిస్తే అసలు ఈ పట్టణమునకు పురపాలక సంఘమూ, పట్టణ పారిశుద్ధ్య డిపార్టుమెంటూ వున్నాయా అని అనిపిస్తుంది. గట్టిగా వాసనకొస్తే— గత నాలుగైదు సంవత్సరములలో అభివృద్ధి చెందిన "బొబ్బరితోట" "వేలమాచేట" మురికి గూడెములూ, మోకాళ్లనీళ్లల్లో మునిగి వుంటాయి. వాల్తేరు రైల్వే స్టేషను నుంచి విశాఖపట్టణ రైల్వేస్టేషనువరకూ ముక్కులు బద్దలుఅయ్యే దుర్గంధము నిరంతరమూ వుంటుంది. ఒక వాసకురవగానే ఆ దుర్గంధము పదిరెట్లు హెచ్చుతుంది. బావుల మదుమునుంచి విశాఖపట్టణం కోటదాకా ఒక పెద్ద మురికి గూడెమని చెబితే అతిశయోక్తికాదు.

ఎలా ప్రపంచకపు బాధల— మనుష్యులూ కనిపడకండా పిద్దార్థుణ్ణి ఆయనతండ్రి కాపాడుటకు ప్రయత్నించాడో ఆలాగ— ఈ పట్టణము వచ్చే ప్రభుత్వాధికారుల ననండి మంత్రుల ననండి— ఈ పట్టణం అధికారులు గోడ్లు తప్పించి తీసుకువెడతారు. భారత ప్రభుత్వము సర్వజన శ్రేయస్సూ కాంక్షించే ప్రాతిపదికల మీదనూ, సిద్ధాంతాల మీదనూ పరిపాలించుటమునకురాజ్యాంగవ్యవస్థ ఏర్పాటయింది. ఇంకొకొన్ని వందల సంవత్సరములకైనా ఈ వ్యవస్థలో ఒక అణుమాత్రమైన ఉద్దేశ్యాన్నైనా ఆంధ్రప్రభుత్వము అమలులో పెట్టగలదా?

నీటిసరఫరా — గోస్తనీస్కీము

విశాఖపట్టణమూ వాల్తేరూ కవల నగరములు. నిజమే. అయితేవున్న ఒక లక్షా పదిహేడువేల జనాభాలో వాల్తేరు జనసంఖ్య ఎంత? విశాఖపట్టణము జనసంఖ్య ఎంత? వాల్తేరులో మధ్యతరగతి కుటుంబీకులుకానీ, మరీ ఆదాయము తక్కువగలవారు కానీ ఎందరు నివసిస్తున్నారు? గత ఆరు ఏడు సంవత్సరములనుంచీ పురపాలక సంఘము బహుజనోపయోగమునకు యేమిసౌకర్యములు ఏర్పాటు చేసింది? పోనీ అటు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము కానీ - ఇటు ఆంధ్రరాష్ట్రము వచ్చిన తరువాతకానీ ఈ ప్రభుత్వాలు ఎంతవరకు తోడ్పడినవి? అనేక ప్రశ్నలు ప్రతి ఒక్కరికీ తోస్తాయి. గత ఆరు ఏడు సంవత్సరాలలో - గోస్తనీ నీటిసప్లయి స్కీము తెచ్చి ప్రజానీకమునకు నీటి సదుపాయము చేశాము అన్నహంశము పురపాలక సంఘము పదిమారులు ఉచ్చరించినమాత్రాన విషయాలు తెల్సినవారు ఎవరూ సంతోషించరు. గోస్తనీ నీటిసప్లయి - ఏ ఒక అపర భగీరథుడూ తెచ్చింది కాదు. రెండవ ప్రపంచ యుద్ధములో- నేవలకోసం ఏర్పాటు అయింది. తరువాత-సంపూర్ణ హక్కులతో భారత మంత్రివర్గము ఏర్పడింది. మన పని అయిపోయింది అని మళ్ళీ గోస్తనీ నదీ నీటిసప్లయి స్కీము ధ్వంసము చేసి వెళ్లిపోయే వారు ఎవరూ వుండరుగదా! అన్ని పట్టణములలోనూ - యుద్ధంలో ఏర్పడిన సదుపాయాలు ఆ పట్టణములకు మిగిలిపోయినట్టే విశాఖపట్టణమునకు మిగిలిపోయింది గోస్తనీ నీటిసప్లయి స్కీము. అప్పటిలో రాష్ట్రమంత్రివర్గం అశ్రద్ధవల్ల - గోస్తనీవది ప్రజలకి సంక్రమించటము ఆలస్యమైనది.

కూరగాయల మార్కెటుదుస్థితి

పట్టణం మధ్య పెద్ద మార్కెట్లు వుంది-దీనిమీదను పాలీసా ఎవరైనప్పటికీ వేలు పురపాలక సంఘమునకు రాబడి. ఒక్కవాన కురిస్తే మణిశీలల వరకూ నిండిపోయిన క్రుళ్లిన నీళ్లలోంచి తిరిగి కూరలు కొనుక్కోవాలి. పట్టణ పురపాలక సంఘ అధికారులు ఈ మార్కెట్టులో నీళ్లు వానకురిస్తే - నిలవకుండా ఎందుకు చేయలేరు. ఈ విషయాన్ని హెల్తు ఆఫీసరుగారు కానీ-కమీషనరుగారు కానీ-ఎప్పుడైనా పరీక్షించారా?

టౌన్ ప్లానింగు

"టవున్ ప్లానింగ్" చట్టాలున్నాయి-ఎవరికిష్టమువచ్చినట్లు-వారు టవున్ ప్లానింగ్ రూల్సును అతిక్రమించి కట్టడములు కడుతూంటే - టవున్ ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నారో అర్థంకాదు. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తేనే సదుపాయములు. భవన నిర్మాణములో చట్టాన్ని అనుసరించి ఇండ్లు కట్టుకుంటామంటే - నీటియందంతర్వాగా - ఆర్థికపుష్టి కలిగిన అసామీకి - ఈ జన్మలో ముక్తిదొరకదు.

అమగ్య రాష్ట్రీ ప్లానింగ్ అధికారి ఈ పట్టణంలో అసెంబ్లీ చర్చల సమయంలో ఇక్కడ మకాం చేశారు. వారు అయినా చట్టనిబంధనలు ఏలా జరుగుతూన్నాయి? ఎన్ని వేలమంది "టవున్ ప్లానింగ్" చట్టఉల్లంఘనము చేశారు అనే విషయాన్ని పరిశీలిస్తే కొంతవరకు వారికీ ఇక్కడ పురపాలక సంఘ వ్యవస్థ విషయము తేలేది.

కొబ్బరితోట

పట్టణంమధ్య సుమారు పదిపదిహేనూ ఎకరముల స్థలము ధర్మాదాయముల క్రింద మాన్యముగా జిల్లాబోర్డుకు సంక్రమించింది. ఈ భూమి వ్యవసాయమునకు కౌలుకు ఇవ్వటము మాన్యము అభిప్రాయము. చాలా స్వల్ప అద్దితీసుకుని పాకకి రూపాయి మొదలు రెండు రూపాయిలు వరకు స్థలంఅద్దె తీసుకుంటూ నెలకి-పూరిగుడిసెలు ఏర్పాటు చేసి వేలు సంపాదించుకుంటూంటే జిల్లాబోర్డు సంఘము ఎందుకు వూరుకుందో తెలియదు. ఈ స్థలము "కొబ్బరితోట."

పట్టణ విస్తరణ

ఎన్నో చిన్నా ఊళ్లు, అల్లిపురం, మండపేట, దొండపర్తి, మండపర్తి, జ్ఞానాపురం మొదలయినవి కలుపుకుంటే ప్రస్తుతపు పట్టణ పురపాలక సంఘము సరిహద్దులుగా ఏర్పడినవి.

పురపాలక సంఘము సరిహద్దులను మించి ఏర్పడ్డ గృహాలు కొన్నివందలున్నాయి. అనేక పేటలు వెలిసాయి.

పట్టణ సరిహద్దులను ఈ క్రొత్తగా ఏర్పడ్డ పేటలుచేర్చి ఇంకా ప్రక్కప్రక్క నేవున్న గోవలపాలెం, గొల్లలపాలెం, తొండిపెట్ల పాలెం ఇంకా ఎన్నో కలిపి సరిహద్దులనూ పట్టణము విస్తీర్ణాన్ని పెంచమని పురపాలక సంఘము ప్రయత్నిస్తూనే వుంది. ఇంతవరకు ఏమీ జరగలేదు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడేముందు బహుశః అయిదుఆరు నెలలకు ముందు కొన్ని పేటలైనా పురపాలక సంఘము అధీనములోనికి తీసుకురమ్మని ప్రస్తుత పురపాలకసంఘము ఒత్తిడిచేసింది. ఈ విషయమునకు సంబంధించిన అధికారి "అదుగో ఆంధ్రరాష్ట్రం వస్తోంది-రాష్ట్రంరాగానే ఆంధ్రుల శ్రేయస్సు కోరికలూ, కరతలామలకములు" అని జవాబిచ్చారు. ఆంధ్రరాష్ట్రం వచ్చి తొమ్మిదినెలలైంది. ఈ ఆలోచన ప్రభుత్వమునకు పట్టినట్టు కనపడదు.

పురపాలక సంఘం

పురపాలకసంఘము మాయలేని అంత అప్పులోవుంది. రాబడి అంతంతే. ఆరాబడిలో రూ. 51,000/- ఇంటి పన్నులు తగ్గించారు. ఐదులక్షలు రూపాయలు పురపాలక సంఘము అప్పు చేసి చేయిస్తూన్న రోడ్లు కొన్ని యథాస్థితిలోకి వస్తున్నాయి.

పురపాలకసంఘము అధికారులకు పురపాలకసంఘమునకు చట్టరీత్యా సంక్రమించిన పట్టణ అవరణలోనే కొక - బయటకూడా అధికారాలున్నాయి. అందులో హెల్తు డిపార్టుమెంటువారు పోనీ పట్టణంలో లక్షయేబయివేల కారణాలవల్ల పట్టణ పారిశుద్ధ్యము నిర్వహించలేక పోయివుండవచ్చును. పురపాలకసంఘ అవరణలు దాటిపోయి-పట్టణంలో నీళ్లులేవని— ఇండ్లు కట్టుకుని మధ్యతరగతి ప్రజలు పేటలు ఏర్పరచుకుంటే-ఆఇంటి పేటలమధ్యనూ, ఇండ్లప్రక్కనూ-ఇటిక అమలుఇచ్చి-రోడ్లూ ఏమీలేని పుంతలతోటీ ఎటువంటి ప్రభుత్వసహాయమూ లేకుండా బ్రతుకుతూంటే—ఎన్ని మొరలు పెట్టుకున్నా వారి అభిమతాన్ని మార్చుకోరు, ఈ ఇటికబట్టీలు ఆపరు. పరిఅయినరాక పోకలు రోడ్లూ లేకపోవటంవల్లను— ఇటికబట్లు నిరంతరమూ వెదుతూండడమువల్లనూ రొచ్చులో - ప్రజలు కాలం గడపాలి. ప్రభుత్వము ఏమీ చేయనవసరంలేదు. ఇటుకబట్టీలు అపివేస్తే చాలును. ఈ లాగే ఎవరికీ పన్నులు కట్టకుండా-ఈ క్రొత్తగా ఏర్పడిన పేటలలో వారు వుండటమునకు సుముఖులే!

పురపాలక సంఘమువారి ఆదరణ యింతగావుంది. ప్రభుత్వము-ప్రజలు మొరపెట్టకున్నా-దేముడి కొండమీద తాతి క్వారీలకు అనుమతిఇచ్చారు. ఈ క్వారీల దగ్గరనుంచి రోడ్లులేవు. అక్రమంగా పొలాలమీదనుంచి ఈ పేటలలోంచి నిరంతరమూ తాతిబళ్లు వెదుతూనే వుంటాయి. ఈ క్రొత్తగా నిర్మాణమైన పేటలలో రాళ్లబళ్లి రాపిడివల్ల మొలలోతునవిర్పడిన దుమ్ములో జీవించాలి. బండి వచ్చేటప్పుడూ కూడా దుమ్ముఎగిరిఇళ్ళనిండా పడటమూ జరుగుతూంది. ఇట్లుకూడా మొలలోతున దుమ్ముతో నిండివుంటాయి.

ఈ క్రొత్తపేటలలో రాత్రిళ్లు దీపాలుండవు. సమృద్ధి అల్లా నీరు ఒకటే.

జోగిరాజుగారి గ్రంథాల ప్రచురణ

పాతూరి నాగభూషణం గారి విజ్ఞప్తి

పటమట, జూలై 10: ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు ఆనరరీ కరస్పాండెంటు శ్రీ పాతూరి నాగభూషణం గారిలా వ్రాస్తున్నారు:

"శ్రీ గోపాటి జోగిరాజుగారు జగన్మెరిగిన బ్రాహ్మణులు. ఇరువదియవ శతాబ్దపు తొలిదినములోనే వీరి "వ్యవసాయ శాస్త్రము - 2 సంపుటములు" విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి పక్షమున వెలువడినవి. మదరాసు ప్రభుత్వము వ్యవసాయ శాఖలో వీరు అసిస్టెంటు డైరక్టరుగ ఉద్యోగముచేసి రిటైరు అయినారు. శాస్త్ర పరిజ్ఞానము ద్వారా వీరు గడించిన విజ్ఞానమునకు తోడు అనుభవ పూర్వకముగా వ్యవసాయ సంబంధమైన ఎన్నో విషయాలను గ్రహించినారు. తాము నేర్చిన విషయాలను తెలుగు రైతుకు తెలుపవలెననే కొంతుతో దాదాపు 10, 12 పుస్తకాలను స్వయముగ ప్రచురించినారు. మొత్తం 20 గ్రంథములను తయారుచేసినారు. చిరకాలముగ అనారోగ్యమునకు గురియై మిగిలిన తమ రచనలను స్వయముగ ప్రకటించుట సాధ్యపడక యీ గ్రంథ ప్రచురణ కార్యమును పటమటలంకలోని ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టువారికి ఒప్పగించినారు. మొత్తం 20 పుస్తకాల కాపీ రైటు హక్కును రెండువేల అయిదు వందల రూపాయల విరాళము ను ట్రస్టుకు సంక్రమింప జేసినారు. లోగడవీరు ప్రచురించిన గ్రంథముల ప్రతులన్నీ విడుదలయగుటచే వీరి పునర్ముద్రణ బాధ్యతకూడ ట్రస్టుపై పడినది. గ్రాను పేజా గ్రంథమాల పేరుతో ఎటులనో తంటాలుపడి యిప్పటికి వీటిలో 9 పుస్తకాలను - క్రొత్తవి 5, పునర్ముద్రణములు 4 ట్రస్టువారు ప్రచురించారు. ఇటీవల వెలువడిన 'తృణధాన్యములు-మొదటి భాగము' అచ్చు ఖర్చులక్రింద తెనాలి తాలూకాలోపల్లె వాస్తవ్యులు కీ. శే. నబ్బారు సాంబయ్యగారి ధర్మపత్ని వనజాతమ్మగారు పదిహేనువందల రూపాయల విరాళమునిచ్చి, రైతుపట్ల, విజ్ఞానము పట్ల వారికిగల సహజమగు అభిమానమును ప్రేమను వెల్లడించినారు. ఆదర్శవంతమైన వీరిమార్గమును దేశంలోని సంపన్నులగు వారు - ముఖ్యముగ ధూళాళమందు లనుపరించుచూ అచిరకాలములోనే శ్రీ జోగిరాజుగారి వ్యవసాయ సంబంధమైన గ్రంథముల నన్నిటిని లోకాని కందజేయ గలమని మనవి చేస్తున్నాము. ఆంధ్ర రైతాంగం పక్షాన, ట్రస్టుపక్షాన శ్రీమతి వనజాతమ్మగారికి హార్దికజ్ఞతాభివందనములు సర్పించుచున్నాము"

ఆయుర్వేదసంఘ విచారణ ప్రారంభం

విజయవాడ, జూలై 18: ఆంధ్ర ప్రభుత్వంనియమించిన ఆయుర్వేద విచారణసంఘం నిన్న సాయంత్రం శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో అధ్యక్షులు డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారి అధ్యక్షతన సమావేశమయి విచారణ ప్రారంభించింది.

పంచాయతీ డబ్బు సద్వినియోగం

చిత్తూరుజిల్లా పంచాయతీ ఆఫీసరు హితవు

తిరుతణి, జూలై 12: "నిర్మాణాత్మకంగా పనిచేసి, ప్రజల అవసరాలను ప్రభుత్వానికి తెలిపి గ్రామపంచాయతీలకు తాము చెల్లించే పన్నులను సక్రమంగా వినియోగిస్తున్నామన్న నమ్మకం ప్రజలకు కలిగించాలి." అని నిన్న ఉదయం స్థానిక పంచాయతీ బోర్డు కార్యాలయంలో జరిగిన తిరుతణితాలూకా పంచాయతీబోర్డు అధ్యక్షుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చిత్తూరుజిల్లా పంచాయతీ ఆఫీసరు సుబ్బారెడ్డిగారు అన్నారు.

తాలూకాలోనిపంచాయతీఅధ్యక్షులందరూ సమావేశానికి వచ్చారు. సుబ్బారెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇంకా యిలా చెప్పారు:

"ప్రజలు చెల్లించే పన్నులు సద్వినియోగం అవుతున్నవా, దుర్వినియోగమవుతున్నవా అని మనం గమనించాలి. మన అవసరాలను ప్రభుత్వానికి తెలిపి నిర్మాణాత్మకంగా పనిచేసి ప్రజలు పన్నుగా చెల్లించేడబ్బు సద్వినియోగం చేస్తున్నామని రుజువుచేయాలి. ఇతరదేశాలలో ప్రజలు పన్నులు చెల్లించవలసినప్పుడు చెల్లించి, ఆడబ్బు సద్వినియోగం అవుతున్నదా లేదా అనే విషయం గమనిస్తూ ఉంటారు. అటువంటి స్థైర్యం మనప్రజలలో కూడా రావాలి. ప్రజలచే ఎన్నికయిన మీరు ధర్మసంస్థలయిన పంచాయతీల ద్రవ్యాన్ని దుర్వినియోగం చెయ్యకుండా ఆత్మవిశ్వాసంతో, న్యాయబద్ధితో పనిచేయాలి. బండ్లపన్ను వసూలు చెయ్యరాదని శాసనసభ తీర్మానించింది. కాని ఈ విషయంగురించి ఇంకా ఎట్టి వుత్తరువులూ రాలేదు. కాబట్టి ప్రస్తుతానికి బండ్ల పన్ను వసూలుచేయవలసిందే."

ఆతరువాత పంచాయతీ అధ్యక్షులు పరిపాలనా నిర్వహణ విషయంలో పంచాయతీ ఆఫీసరు వడిగి కొన్ని సలహాలు తీసుకొన్నతర్వాత కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసింది.

(స్వ. వి.)



మైసూరు షేవింగ్ స్టిక్
సురుసు అధికంగా యిచ్చి, మొత్తపు క్షౌరం చేసి కొనసాయపడును.

శ్రేష్టమైన సామగ్రి

లిక్విడ్ సబ్బు
శ్రేష్టమైన ద్రవరూపమైన సబ్బు - కేశ శుభ్రతకు, సామగ్రి, ఔషధాలయములు శుభ్రపరచుటకు.

★ ★

ప్రఖ్యాతి గల మైసూరు చందన సబ్బు తయారు చేయు వారిచే తయారు చేయబడినవి.

బ్రిలియన్‌టైన్
ఆకర్షణీయమైన సువాసనగల ఉత్తమతరగతి పౌడేడ్. శిరోజములకు మెరుగు, నూతన శోభ నిచ్చును.

గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరీ,
బెంగుళూరు
(ఐ. ఎస్. టి. ఎం. ఎ. సభ్యులు.)

జస్మిన్ రేయాన్ సిల్కులు-
పండుగలకు

నేత్ర పర్వములైన మన ఉత్సవాలు మన దేశ సంస్కృతి వైభవ చిహ్నములు. అన్ని ఉత్సవ సమయాలలోను జస్మిన్ రేయాన్ సిల్కులు ధరించండి.

జస్మిన్ మిల్స్‌లో అతినవీన యంత్ర సహాయముతో మన్నికగల నాణ్యమైన రేయాన్ సిల్కులు కొత్త మాదిరీలలో తయారవుతున్నాయి.

ప్రతి ఫేన్సీక్లాత్ షాపులోను దొరకును.

JASMINE MILLS LTD. BOMBAY
జస్మిన్
మిల్స్ లిమిటెడ్. బొంబయి - 16

రేడియో

శుక్రవారం, జులై 16

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగున వా. 7-15 మద్రాసు బి పలె 7-30 మద్రాసు పలె 8 ఆంగ్లమున వా.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు స్వయంశక్తి (ప్రసంగం) 1 బి పలె 1-30 ఎ పలె 1-40 హిందీన వా. 1-50 తెలుగున వా. 2 బి పలె 2-15 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 4 ప్రాథమిక పాఠశాలలకు: భూకంపము-ప్రసంగం.

5-30 వెల్పూరి పెద్దన్న-నాదస్వరం 6 సంగీత శిక్షణ. 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగున వా 7-15 గ్రామ కార్యక్రమం 7-30 నుక. న్య (నాటిక) బావిలాల సోమయాజులు 7-45 మద్రాసు పలె 9 ఆంగ్లమున వా. 9-15 వాద్యబృందము 9-30 గీతమంజరి (రి) 10 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళమున వా. 7-30 జి. వి. పట్టమ్మాళ్ 8 ఆంగ్లమున వా.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల (త) 1 మహిళామండలి (త) 1-30 (రి) 1-40 హిందీన వా. 1-50 (రి) 2 తమిళమున వా. 2-10 బి పలె 2-15 ఉ॥ పాఠశాల (త)

సా॥ 4 ప్రా॥ పాఠశాల (త) 4-30 పాశ్చాత్య సంగీతం.

5-30 వి. ఎస్. సుందరి 6 ఆంగ్ల వా. 6-15 ప్రాంతీయ వా. (త) 6-25 లక్ష్మీకాంత నటరాజన్ వీణ 7 ప్రసంగము (త) 7-15 తమిళ వా. 7-30 (రి) 7-45 టి. బృంద, ముక్త 9 ఆంగ్ల వా. 9-15 ప్రసంగం (ఆం) 9-30 బి పలె 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగు వా. 7-15 నాదస్వరం 7-30 ఎ పలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1 (రి) 1-30 ఆంగ్ల వా. 1-40 (రి) 1-50 తెలుగు వా. 2 వయోలిన్ విలయవిద్వాంసుడు 2-15 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 4 ప్రాథమిక పాఠశాలలకు 4-30 ఎ పలె. 5-30 ఎ పలె. 6-15 ప్రాంతీయ వా. 6-25 లలితగీతము పి. రామమతి 6-30 గ్రామ॥ కార్యక్రమం తెలుగు వా. 7-15 గ్రామ॥ కార్యక్రమం 7-30 కన్నడ ప్రసంగం 7-45 ఎ పలె 9-30 కె. మల్లి ఖార్జున రావు 9-50 శ్రీ యస్ సంగీతం (రి) 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-55 సుప్రభాత్ 7-0 తెలుగున వా. 7-15 హెచ్. ఎస్. గురురాజా భార్ 7-45 విఠల్ రావు గీత్ 8-0 ఆంగ్లమున వా. 8-15 హిందీ వా. 8-30 మధునూదన్ భాగ్ ఖయాల్.

మ॥ 12-30 (త) 12-50 మరాటీ వా. 1-0 (త) 1-50 తెలుగున వా. 2-0 పాఠశాల కార్యక్రమం.

సా॥ 5-30 ఖయాల్ 5-45 గీత్ 6-0 మరాటీ కార్యక్రమం 6-30 దాద్రా 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ విద్యావ్యాప్తి ప్రసంగం 7-0 తెలుగున వా. 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వా. 8-0 మద్రాసు (ఎ) పలె 9-0 ఆంగ్లమున వా. 9-15 ఉర్దూలో వా. 9-30 ఓంకార్ ప్రసాద్ తబ్లా 9-45 ఖయాలు 10-15 తబ్లా 10-30 ప్రసార సమాప్తి.

కవిపేద! పోషించండి

నా కవిత్వం పంపెద. (పంగనామముల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు).

WANTED

For best quality highgrown Tea wholesale or retail contact: Highland Tea Planters Agency, Post BoxNo. 105, Ernakulam 1. Able & experienced Agents required on attractive terms.

కూర్గు అటవీశాఖ

60,000 ఘనపుటడుగుల అడవి కొయ్య - టిక్, సేకు, హోని, నంది, (వెదురు లేకు)మాత్ర వగైరాలు-బహిరంగ వేలము లో 1954 జూలై 21 తేదీ బుధవారం ఉ॥ 10 గం॥లకు హూన్ సూరునందలి కూర్గు కలప అతిథివద్ద విక్రయింపబడును.

వేలము వివరములకు కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, కూర్గు, మర్కారా వారికి వ్రాసి తెలిసికొనవచ్చును.

ఈస్ట్రన్ రైల్వే.

టెండర్లు

నిర్ణయించిన ఫారములో, డిలివరీ చార్జీలు లేకుండా 1400 టణుగుల బియ్యము వాల్తేరువంద లి రైల్వే గ్రెయిన్ షాపుకు సప్లయి చేయుటకు వేలుచేసిన కవర్లలో టెండర్లు పంపగోరడమైనది. 1954 సెప్టంబరు 1 తేదీలోగా బియ్యము సప్లయి పూర్తిచేయవలెను. 19-7-1954 తేదీ మ॥ 12 గం॥ లలోగా, ఈస్ట్రన్ రైల్వే వాల్తేరు వందలి డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ సూపరింటెండెంటువారి ఆఫీసుకు చేరునట్లు టెండర్లు పంపవలెను.

పూర్తి వివరములతో గల టెండరు ఫారములు గ్రెయిన్సు ఇన్‌స్పెక్టరు, ఈస్ట్రన్ రైల్వే, వాల్తేరు వారినుండి రు 1/- చెల్లించి ఆఫీసుపనిచేయు దినములలో 18-7-54 లోగా తీసికొనవచ్చును.

క్రీడారంగం

థామస్‌కప్ బాడ్మింటన్: ఇండియా జట్టు

బొంబాయి, జులై 18: థామస్ కప్ బాడ్మింటన్ ఆసియా జూనియర్ పోటీలలో ఇండియా తరపున పాల్గొనేందుకు ఆలిండియా బాడ్మింటన్ ఎసోసియేషన్ ఈ కిందివారిని ఎంచుకున్నది.

టి. ఎస్. సేన్ (ఉత్తర ప్రదేశ్ - వైస్ కాప్టెన్), నందూ నాటేకర్ (నేవనల్ చాంపియన్ - బొంబాయి), పి. ఎస్. బాలా (ఢిల్లీ), అమృత్ లాల్ దివాన్ (ఢిల్లీ), ఆర్ ఎ. డోంగ్రే (బొంబాయి).

భారత బాడ్మింటన్ సం. పి. గోపిచంద్ ఆటఆడని కెప్టెన్‌గా వెడతాడు.

సేన్, దివాన్‌లు (ఇండియా నంబర్ 2, 3) కిందటి పోటీలలో కూడా పాల్గొన్నారు. మిగిలిన ముగ్గురూ కొత్తవాళ్ళే.

పశ్చిమభారత బాడ్మింటన్

బొంబాయి, జులై 18: ఇక్కడ జరిగిన పశ్చిమభారత బాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలలో నేషనల్ చాంపియన్ నందూ నాటేకర్ సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ మూడింటిలోనూ విజయం సాధించి తన నేర్పును మరొకసారి ప్రదర్శించాడు.

నేడు సింగిల్స్ ఫైనల్సులో నాటేకర్ మాజీ చాంపియన్ త్రిలోక్ నాథ్ సేన్‌ను ఓడించాడు. (15-11, 15-10) మిక్స్‌డ్ డబుల్స్‌లో మిస్ ఎన్. భట్‌తో కలిసి హెచ్. కె. తిల్వార్ ఖాన్. మిస్ ఫిలిప్స్‌లను ఓడించాడు (15-7. 15-8). నిన్న డబుల్స్‌లో డోంగ్రేతో కలిసి సుహా, హెమ్మాడలను ఓడించాడు.

ఈ వేళ స్త్రీల సింగిల్స్ ఫైనల్సులో గతి సం॥ చాంపియన్ మిస్ ఎం. లోట్‌వాలా మిస్ సుశీలా రేగేను ఓడించింది (5-11, 11-2, 11-8).

లాంక్‌షైర్ క్రికెట్‌లో పాకిస్తాన్ గెలుపు

మాంచెస్టర్, జులై 18: నేడిక్కడ పాకిస్తాన్ క్రికెట్ జట్టు లాంక్‌షైర్ జట్టుపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

మొదటి ఇన్నింగ్స్-లాంక్‌షైర్ 324 (ఎడ్రిచ్ 134, ఐకిన్ 53, మహమూద్ హుసేన్ 84 కి 5) పాకిస్తాన్ 219 (ఇంతియాజ్ అహమద్ 87, కాదం 52 కి 5).

రెండవ ఇన్నింగ్స్-లాంక్‌షైర్ 98 (పజా ఉద్దీన్ 21 కి 5, జుల్‌ఫికర్ అహమద్ 43 కి 4) పాకిస్తాన్ 4 వికెట్లకు 206 (హనీఫ్ 57 వకర్ హసన్ 10, మక్సూద్ 40, గ్రీన్‌హో 19 కి 3)

సాయుధబలాల ఫుట్‌బాల్

మద్రాసు, జులై 14: ఇక్కడ కాస్పోరేషన్ స్టేడియంలో జరుగుతున్న సాయుధబలాల ఫుట్ బాల్ లీగు చాంపియన్‌షిప్ పోటీలలో నిన్న సాయంత్రం భారత నౌకాదళం జట్టు విమానదళం జట్టును ఒక్క గోలు తేడాతో (2-1) ఓడించింది. స్కోరు తేడా సూచించినట్లే ఆట చాలా బిగువుగా నడిచింది. నౌకాదళంజట్టు ఆట మొదటిపగంలో ఒక గోలు వెనకబడ్డది (0-1) కాని తరవాతి పుంజుకుని వరసగా రెండుగోలులు చేసి విజయం సాధించింది.

ఈ వేళ ఆటలో నౌకాదళం ఫుల్ బాకులు మంచి ఆట ప్రదర్శించారు. వాళ్లి ఫార్వర్డులు చాలాసార్లు విమానదళంగోలుమీద దాడిచేశారుకాని,గోలు దగ్గర తడబాటు పడటంవల్ల అనేక అవకాశాలు జారవిడుచుకున్నారు. విమానదళం తరపున ఫ్రాన్సిస్ సహాయంతో ముఖర్జీ ఒక గోలుచేశాడు. నౌకాదళం తరపున రాజు ఒక గోలునూ, నిక్లస్ ఒక గోలునూచేశాడు.

ఇంతవరకూ జరిగిన పోటీలలో గత సం॥ చాంపియన్ లైన ఈస్టర్న్ కమాండుకు గెలుపు అవకాశమే లేకుండా పోయింది. ఈ జట్టు రెండుసార్లు ఓడిపోయింది. సదరన్ కమాండ్ జట్టు రెండుసార్లు గెలిచింది. ఇంకా రెండింటితో పోటీచేయవలసి వున్నది.

నౌకాదళంజట్టు భట్టాచార్జీ(గోలర్) థాపా (లెఫ్ట్‌బాక్), వాట్సన్ (రైట్ బాక్), బోరా (లెఫ్ట్‌హాఫ్), రాఘవన్ (సెంటర్ హాఫ్), రావత్ (రైట్ హాఫ్) జయరాం (లెఫ్ట్ అవుట్), నిక్లస్ (లెఫ్ట్ యిన్), లింగ్డే (సెంటర్ ఫార్వర్డ్), రాజు (రైట్ ఇన్), పెరీరా (రైట్ అవుట్).

విమానదళం-భాటియా (గోలర్), జైపాల్, జాన్, చక్రవర్తి,పిసింగ్, వీంద్రన్, బాలకృష్ణన్, విశ్వనాథన్, బ్లాక్, ఫ్రాన్సిస్ ముఖర్జీ.

గుంటూరులో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్

గుంటూరు, జులై 13: ఆంధ్ర ఫుట్ బాల్ అసోసియేషను సహకారంతో 19-7-54 న సాయంత్రం 4-30 గంటలకు గుంటూరులో ఆంధ్ర క్రైస్తవ కళాశాల గుంటగ్రౌండ్సులో ఆంధ్ర స్టేటు (XI) కును గుంటూరు (XI) కు ఎగ్జిబిషన్‌మ్యాచి ఏర్పాటుచేయబడింది. యీ ఎగ్జిబిషన్‌మ్యాచి ఏర్పాట్లకు ఒక ఆహ్వానసంఘం ఏర్పడింది. యీ సంఘమునకు గుంటూరు పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ తోట సుబ్బరాయుడు గారు అధ్యక్షులు. శ్రీ జాపుడి యజ్ఞనారాయణ, వై. బాలకృష్ణమూర్తిగారలు కార్యదర్శులు. శ్రీ యస్. వి. యల్. నరసింహం, (పార్లమెంటు సభ్యులు) శ్రీయుత యన్. వి. యల్. నరసింహారావు, కె. రాజారావు, డా॥ టి. చితానందం, వై. అబద్దయ్య, ఆర్. బి. వి. యస్. ప్రసాద్, జి. ఎ. నరసింహారావు, జి. వి. నరసింహారావు, యం. యల్. యన్. జాన్‌గారలు సభ్యులు.

పార్లమెంటు సభ్యులు శ్రీ యన్. వి. యల్. నరసింహంగారు ఆరోజు సభకు అధ్యక్షతత వహిస్తారు.

ప్రజలంతా వచ్చి మ్యాచి దర్శించి విరివిగా విరాళాలిచ్చి ఆంధ్ర స్టేటు ఫుట్ బాల్ అసోసియేషన్‌కు తోడ్పడవలసిందిగా కార్యదర్శులు విజ్ఞప్తిచేస్తున్నారు. (వ్వ. వి.)



అఖిలభారత చేతివృత్తుల అభివృద్ధి సంఘం ఏర్పాటుచేసిన చేతితో తయారైన వస్తువుల విక్రయశాల మద్రాసు సుశాఖకు 12 వ తేదీన కేంద్రవాణిజ్య, పారిశ్రామికశాఖామంత్రి టి. టి. కృష్ణమాచారిగారు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజనాడార్‌తో వస్తువులను చూచి ముగ్ధులయినప్పటి దృశ్యం.



అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బల్వంత్ రాయ్ మెహతా గుంటూరు పట్టాభిపురంలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించినప్పటి దృశ్యం.

విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల భవన దృశ్యం.



ఆంధ్ర లయోలా కళాశాల తాలూకు మరొక భవన దృశ్యం.

"న్యాయవాదవృత్తిలో వున్న అసెంబ్లీ,పార్లమెంట్ సభ్యులు అధికార్ల ఎదుట హాజరు కాకూడదు"

— హైద్రాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుని ఆదేశం

హైద్రాబాదు, జులై 18: న్యాయవాదవృత్తిలో ఉన్నటువంటి పార్లమెంటు సభ్యులూ, స్టేట్సు కౌన్సిలు సభ్యులూ, శాసనసభ సభ్యులూ, కాంగ్రెసు సంఘాల కార్యనిర్వాహక సభ్యులూ ఎన్నికలగాని ప్రభుత్వ అధికార వర్గానికి చెందిన కార్యనిర్వాహకోద్యోగుల యెదుట హాజరు కావడం మానుకోవాలని హైద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు మల్లప్ప కొల్లూరుగారు ఒక సర్క్యులరు జారీచేశారు.

మంత్రులతో ప్రత్యక్ష సంబంధం కలిగిన కాంగ్రెసువారులు గనుక వారి యెదుట హాజరుకావడం జరిగే యెడల కాంగ్రెసు అధికారంలో వున్న పార్టీ కాబట్టి, అట్టిది కార్యనిర్వాహక అధికార్లకు చిరాకుకల్పించేది కాగల దనీ, అధికారుల చర్యలను విమర్శించడానికి ఓడిపోయిన పార్టీలకు ఆస్కారమిచ్చేది కూడా అవుతుందనీ, కాంగ్రెసువాదుల ప్రతిష్ఠ ఘనమైందనీ, కార్యనిర్వాహక అధికార్లతో కార్యకలాపాలకు దిగి దానికి న్యూనత కల్పించరాదనీ ఆ సర్క్యులరులో పేర్కొంటబడింది. వ్వ. వి.

సభలు - సమావేశాలు

ఈనెల 16 తేదీ ఉదయం శ్రీనల్లా రెడ్డిబాయుడు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, కె. యస్. తిలక్ గారలు విజయనగరం వచ్చే సందర్భంలో విశాఖజిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ కార్యకర్తలసమావేశం ఈ నెల 16 తేదీ ఉదయం విజయనగరంలో జరుగుతుందని విశాఖ జిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి భాట్టం శ్రీరామమూర్తిగారు తెలుపుతున్నారు.

చీపురుపల్లి తాలూకా రైతు సహాయక సభ చీపురుపల్లిలో ఈనెల 25 వ తేదీ జరుగుతుంది.

గుంటూరుజిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ సర్వసభ్యుల సమావేశాలు, కార్యవర్గ సమావేశమూ, రైతు, కూలీ, యువజనవిద్యార్థి కార్యకర్తల సమావేశమూ గుంటూరులో యీనెల 20 తేదీ జరుగునట్లనీ గుంటూరుజిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి టి. యస్. రామమూర్తిగారు తెలుపుతున్నారు.

జిల్లా ప్రాజెక్టుకమిటీ ప్రతినిధుల సమావేశం

మదరాసు, జులై 14: ఆంధ్రరాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహాబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి ఏ. సి. కృష్ణరావు సతిగారు జిల్లాప్రాజెక్టు నిర్వహణ కమిటీల ప్రతినిధుల సమావేశం మదరాసులో జులై 18 న తేదీని జరుపుతున్నారు. యీ సభ ఆడియారు సందు ఆంధ్రమహిళాసభ వర్సింగ్ హోము భవనమున ఉదయం 10-30 గంటలకు జరుగుతుంది.

కేంద్రసాంఘిక సంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ గారు ప్రతినిధులు జరుపవలసిన పనులనుగురించి యీ సమావేశంలో వారికి ఉపన్యసిస్తారు.

జిల్లాలనుండి పైసభకు యీ క్రింది ప్రతినిధులు బహుశా హాజరౌతారు.

(1) శ్రీమతి బి. నటరాజన్ సతి (కర్నూలు), (2) కడప మహిళాసభ కార్యదర్శి, (3) శ్రీమతి రత్నాబాయి (చిత్తూరు), (4) డా॥ లక్ష్మి (నెల్లూరు), (5) శ్రీమతి కొండా పార్వతిదేవి (గుంటూరు), (6) మిసిస్ ఎ యి షా కాదిర్ (కృష్ణా), (7) శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ (పశ్చిమగోదావరి) (8) శ్రీ యం. అయ్యన్న (తూర్పు గోదావరి), (9) శ్రీ దిగుమర్తి రామస్వామి (విశాఖ).

మోటార్ల కేసు

కాశీం రజ్వీ రివిజన్ పిటిషన్ పై వాదనల ముగింపు

సికిందరాబాదు, జులై 13: అయిదు మోటారుబండ్లి స్వాధీనాన్ని కోరుతూ మాజీరజాకారు నాయకుడు కాశీం రజ్వీతరపున హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచిదెయెదుట దాఖలు చేయబడిన రివిజన్ దరఖాస్తులో వాదనలన్నీ నేటితో పూర్తి అయిపోయాయి. వివాదగ్రస్తమైయున్న ఈ ఆస్తిని చేవారకు ఆస్తిగా పేర్కొనడానికి వీలులేదని రజ్వీతరపు న్యాయవాదులు వాదించారు.

న్యాయమూర్తులు కమార్ నూనీ, అప్పారావుగార్లు తీర్పు ప్రకటనను మరొక నాటికి వాయిదా వేశారు.

రజ్వీతరపున మూర్తిజాఖాన్, సయ్యద్ ఇస్మాయిలుగార్లూ ప్రభుత్వం తరపున త్రియంబక రావుగారూ న్యాయవాదులుగా హాజరైనారు.

బ్రిటిష్‌రాణి చెల్లెలిని ప్రేమించినందుకు ఫలితం

బోన్, జులై 18. బ్రిటిష్ రాణి చెల్లెలు మార్గరెట్‌ను తాను పెండ్లాడటానికి రహస్యంగా ఏర్పాటు జరిగిందని చెబుతూ జర్మన్ యువకుడొకడు ఇవ్వాళ ఇక్కడికివస్తున్న మార్గరెట్‌ను కలుసుకోవటానికి విమానాశ్రయానికి రాగా పోలీసులు అతనిని కస్టడీలో వుంచారు. ఇతను 'లా' చదువుతున్నాడు. పేరు కె. ఎస్. పాయిన్ట్.

శ్రీ గురజాడ విద్యాలయం
పేరేచర్ల, గుంటూరుజిల్లా.

పై విద్యాలయంలో పనిచేయుటకు
1. లెఖలు లేక సైన్సు బి. యి డి
2. తెలుగు పండితుడు - సంస్కృతము కూడా బోధించవలెను. 3. హిందీపండితుడు. 4. డ్రాయింగు, డ్రిల్లు టీచరు

లోకలుబోర్డు స్కూల్సన్ ప్రభుత్వ నియమముల ననుసరించి D. A. ఇవ్వబడును. దరఖాస్తులు పూర్తి వివరాలతో గుంటూరు జిల్లా D.E.O గారికి కాపీ పంపుచూ 20-వ తారీఖులోగా కార్యదర్శికి పంపవలెను. వెంటనే పనిలో చేరగలవారు దరఖాస్తు చేయవలెను. జి.వి. పున్నయ్యశాస్త్రి కార్యదర్శి, గుంటూరు. 12-7-54.

శ్రీ మేడూరి నాగేశ్వరరావు గారికి సన్మానం

గుంటూరు, జులై 18: దుగ్గిరాల నియోజకవర్గంనుండి ఆంధ్ర శాసన సభకు నూతనంగా జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నుకోబడిన శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారి గౌరవార్థం గుంటూరుపౌరులు హిందూ కళాశాలభవనంలో తేనీటివిందునేశారు.

ఈ సందర్భంలో జరిగిన అభినందన సభకు పురపాలకసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ చెబ్రోలు హనుమయ్యగారు అధ్యక్షత వహించారు. గుంటూరు పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సవరం నాగేశ్వరరావుగారు శాసనసభ్యులుగా శ్రీ నాగేశ్వరరావుగారు చేయవలసిన విధులను వివరించి శాసనసభ్యుడుగా అనుభవం గణించిన శ్రీ నాగేశ్వరరావు సంతృప్తికరంగా ప్రజాసేవ చేయగలరని ఆశించారు.

శ్రీ టి. యస్. యం. గాంధిచౌదరిగారు తమ ప్రసంగంలో కాంగ్రెసు అభ్యర్థిగానే కాక శ్రీ నాగేశ్వరరావుగారి వ్యక్తిగతమైన కూడ దుగ్గిరాల నియోజకవర్గ ఓటర్లు ఓటుచేశారన్నారు దీనికి కారణం వారిలోవుండే సుగుణాలు, నలుగురిని కలుపుకొని నడిచే స్వభావం అందరితో కలిసి మెలసి వుండటంమొదలగునవే నన్నారు.

శ్రీ నాగేశ్వరరావుగారు సమాధానం చెపుతూ గతి సాధారణ ఎన్నికలలో గుంటూరు నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిగా తనను నోడగొట్టిన ప్రజలు యిప్పుడు దుగ్గిరాల ఉప ఎన్నికలలో గెలిపించుటకు కారణం కాంగ్రెసు పలుకుబడి ప్రతిష్ఠే నన్నారు కాంగ్రెసుమీద ప్రజల అదరాభిమానాలు వ్యక్తమయ్యాయన్నారు.

అధ్యక్షులు శ్రీ హనుమయ్యగారు శ్రీ నాగేశ్వరరావు గారిని హృదయపూర్వకంగా అభినందించారు.

మదరాసు ధరలు

మదరాసు, జులై 14:

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో పవా	రు.	57-12-0
పెట్లాబంగారం తులం	రు.	85-2-0
మూస బంగారు	రు.	83-14-0
సీమవెండి తులం100కి రెడి	రు.	154-0-0
చిల్లర ధర	రు.	1-10-0

వేరుశెనగ

(531 పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు మెషిన్-సేల్సుటాక్సుతో పవా)

	రు.	140-145-0-0
వేరుశెనగనూనె ఎక్సు పిల్లర్ బిలో 8% (500పా.) రెడి చిల్లరధర	రు.	270-0-0
టెంకాయనూనె (37½ పౌనులు)		
అంబుమార్కు	రు.	29-8-9
ఎం. ఎన్. బ్రాండ్ డబ్బా		29-8-9
రాజా బ్రాండ్	రు.	28-12-9

పండదార

ఫాగ్గోసా (224 పౌ)		84-8-9
ప్యారీ (2 అందరు)		85-0-9

బొంబాయిమార్కెట్

బొంబాయి, జులై 14: ఇవాళ బొంబాయి వెండి బంగారు మార్కెట్ వెండి (100 తు.) 151-4-0
బంగారం (1 తు.) 84-0-0
సావరిన్ 57-0-0
కలకత్తా మార్కెట్ ధరలు: 151-8-0 83-10-0; 57-6-0.

తాడేపల్లి గూడెంలో ధాన్యం బియ్యం ధరలు

తాడేపల్లి గూడెం, జులై 12: ఈవేళ యిక్కడ ధాన్యం, బియ్యం ధరలు యీ విధంగా ఉన్నవి.

ధాన్యం: (166 పౌన్లు బస్తా)

నల్లార్లు (దాళ్వా)		16-8-0
గరికెసన్నాలు		18-8-0
అక్కుళ్ళు		20-8-0
కృష్ణకోటుకలు		21-0-0
సన్నకృష్ణకోటుకలు		22-0-0

ఎగుమతి బియ్యం (164 పౌన్లు బస్తా)

అక్కుళ్లు	రు.	34-0-0
కృష్ణకోటుకలు		36-0-0
సన్నకృష్ణకోటుకలు		37-0-0
బంగారుతీగలు		38-0-0

ఉప్పుడు బియ్యం: 164 పౌన్లు బస్తా

నల్లార్లు (దాళ్వా)		33-8-0
గరికెసన్నాలు		34-8-0
అక్కుళ్లు		35-0-0

నేడుమీరు ప్రోటెక్స్ ఉపయోగించారా?

కొత్త, ప్రోటెక్స్ ఆల్ పర్పస్ టాయిలెట్ పౌడర్ మేలిరకం పదార్థాలతో తయారు చేయబడింది. రోజంతా ఉత్సాహంగా, పరిశుభ్రంగా, తాజా పరిమళంతో, సువాసనలు వెదజల్లుతూ వుండడానికి మీకు తగినది-మేలైనది. మంచి సువాసన లిచే ప్రోటెక్స్ వేసంగిలో చల్లదనమిచ్చి, కుటుంబం మొత్తానికి హాయినిస్తుంది

స్నానమైన వెంటనే తాజా పరిమళం. చెమ్మను హరించి, పరిశుభ్రంగా వుంచుతుంది.

చల్లదనం! ఉత్సాహం! నిప్పులు చెరిగే వేసంగిలో

మృదువుగా, హాయిగా పిల్లలకు వుంటుంది

పాటిలేని, మేలి పేస్ పౌడర్. శరీరానికి పన్నె తేవడంలో

కొత్త కాస్మెటిక్ మేలిరకం వస్తువు

ప్రోటెక్స్ ఆల్ పర్పస్ టాయిలెట్ పౌడర్

అత్యావశ్యకం కాకముందే "పాండ్యన్" లో నేడే బీమా చేయండి.

PANDYAN INSURANCE COMPANY LIMITED

అగ్ని - నౌకా - ప్రమాద రక్షణకు

ఆస్తులు రు. 1 కోటికి పైగా గలదు.

హెడ్ ఆఫీసు: పాండ్యన్ బిల్డింగు, మధుర.

బ్రాంచీలు: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, నాగపూరు, షోలాపూరు, బెంగుళూరు, తిరువేంద్రం, కోయంబత్తూరు, & కొచ్చిన్.

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)

పిల్లల లివర్ అండు స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డా. పిల్లా పాపయ్య పాత్రుడు&బ్రదర్సు

19, దక్షిణ మాడావీధి, పైలాపూరు, మదరాసు-4. Phone: 85254.

బ్రాంచి: 7, పారంగపాణి కోవిల తూర్పువీధి, కుంబకోణము.

అన్ని మందుల షాపులలోను దొరుకును.

ధంత బాధ

త్వరితంగ అనాసిన్ తీసుకోండి

DOES NOT HARM THE HEART

WILL NOT UPSET THE STOMACH

ANACIN TABLETS

2 విళ్ళుగల ప్యాకెట్ మరియు 32 విళ్ళుగల డబ్బాలందు.

త్వరితంగ బాధనుండి విముక్తిపొందుటకు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.